RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి



తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:184 హైదరాబాద్, బుధవారం, 22 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## మహాకుంభ్‌కు మోదీ.......

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ వేళాకు ప్రముఖుల నందడి కొనసాగనుంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీవ్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.



షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ వేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కీలకమైన నాలుగు పవిత్ర స్నానాలు

మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. జనవరి 29న మౌన అమావాశ్య (రెండవ షాహి స్నాన్), ఫిబ్రవరి 3న వసంత పంచమి (మూడో సాహి స్నాన్), ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి (మూడో షాహి స్నాన్), ఫిబ్రవరి 26 మహా శివరాత్రి (నాలుగో షాహి స్నాన్) ఉన్నాయి.

## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు గుండెపోటు

హైదరాబాద్: సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు స్వల్ప గుండెపోటు వచ్చింది. గుండెపోటు రావడంతో డెహ్రాడూన్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. వైద్యులు ఆయనకు స్టంట్ వేశారు. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. అయితే డెహ్రాడూన్ పర్యటనలో పద్మారావు గౌడ్ ఉన్నారు. ఈరోజు రాత్రి హైదరాబాద్‌కు పద్మారావు రానున్నారు. మూడు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి డెహ్రాడూన్ టూర్‌కు పద్మారావు గౌడ్ వెళ్లారు. పద్మారావు గౌడ్‌కు గుండెపోటు వచ్చిందని తెలియడంతో బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందారు.



పద్మారావు గౌడ్ ఆరోగ్యం నికలడగా ఉందని, పూర్తిగా కోలుకున్నారని వైద్యులు తెలియజేయడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. మరోవైపు, పద్మారావు గౌడ్ ఇవాళ రాత్రికి సికింద్రాబాద్‌కు తిరిగి వస్తారని తెలియడంతో ఆయన అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు పద్మారావు ఇంటికి చేరుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దలు కూడా పద్మారావు గౌడ్ ఆరోగ్యంపై ఆరా తీసినట్లు తెలిసింది.

## మీ ఇష్టం వచ్చినట్టు చేయొచ్చు.. వారానికి 70 పని గంటలపై ఇన్ఫీ నారాయణమూర్తి కీలక వ్యాఖ్య

: దేశాభివృద్ధి కోసం యువత వారానికి 70 గంటలు పని చేయాలంటూ ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో చేసిన వ్యాఖ్యలు పెను వివాదానికి దారి తీశాయి. తనకు కుదిరితే ఉద్యోగులతో ఆదివారాలూ పనిచేయిస్తానంటూ ఆ తరువాత ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చర్చను పతాక స్థాయికి చేర్చాయి. ఈ అంశంపై అనేక మంది కార్పొరేట్ బాస్‌లు తమ వివరణ ఇచ్చారు. అయితే, తాజాగా ఇన్ఫోసిస్ నారాయణమూర్తి 'వారానికి 70 పనిగంటల'పై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు "అప్పట్లో ఆఫీసుకు ఉదయం 6.30కే చేరుకునే వాణ్ణి, రాత్రి 8.30కు ఇంటికి బయలుదేరే వాణ్ణి. ఇది వాస్తవం. నేను ఇలాగే 40 ఏళ్ల పాటు చేశా. కాబట్టి, ఇది తప్పని ఎవరూ అనలేరు" అని ఆయన అన్నారు. అయితే, ఈ అంశంపై చర్చకు లేదా డిబేట్‌కు తావులేదని స్పష్టం చేశారు. ఈ విషయాలపై ఎవరికి వారు ఆలోచించుకుని, పూర్తిస్థాయిలో అర్థం చేసుకుని, ఆపై తమ అభిప్రాయానికి అనుగుణంగా చేయాలని స్పష్టం చేశారు.

"ఈ విషయంలో ఇలాగే చేయాలని ఎవరూ చెప్పజాలరు. ఇలా చేయాలి, ఇలా చేయకూడదు అని ఎవరు ఎవరినీ నిర్దేశించలేరు" అని స్పష్టం చేశారు. కిలాచంద్ మెమోరియల్ లెక్చర్‌కు హాజరైన నారాయణమూర్తి మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చారు.

2023లో తొలిసారిగా ఇన్ఫీ నారాయణ మూర్తి వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై చర్చకు కారణమైన విషయం తెలిసిందే. దేశాభివృద్ధి కోసం యువత వారానికి 70 గంటలు పనిచేయాలని సంచలనానికి తెరతీశారు. చైనా, జపాన్ లాంటి దేశాలతో పోటీ పడేందుకు ఇది తప్పదని అన్నారు.



ఆ మరుసటి ఏడాది మరోసారి ఈ అంశంపై స్పందిస్తూ తన అభిప్రాయంలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. జీవితంలో చాలా కష్టపడ్డందుకు తనకెంతో గర్వంగా ఉందని అన్నారు. "నేను రిటైర్ అయ్యేవరకూ రోజుకు 14 గంటల చెప్పున వారానికి సగటున 6.5 రోజులు పని చేశా" అని చెప్పుకొచ్చారు. తనకు వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై నమ్మకం లేదని అన్నారు. ఆ తరువాత అనేక మంది పారిశ్రామికవేత్తలు నారాయణమూర్తికి మద్దతుగా నిలిచారు.

అయితే, ఆదివారాలు ఉద్యోగులు పనిచేయాలంటూ ఎల్ అండ్ టీ చైర్మన్ సుబ్రమణియన్ వ్యాఖ్యానించడం చర్చను మరో మలుపు తిప్పింది. దీంతో, కార్పొరేట్ సంస్థల్లో పని సంస్కృతిపై విమర్శలు పతాకస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో నారాయణమూర్తి తాజా మరోసారి తన అభిప్రాయాలను ప్రజల ముందుంచారు.

## జీహెచ్ఎంసీ మేయర్‌కు పదవి గండం.. బీఆర్ఎస్ కీలక నిర్ణయం



హైదరాబాద్, జనవరి 21: బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. అందుకోసం మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో దాదాపు రెండు గంటల పాటు సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అందులోభాగంగా జీహెచ్ఎంసీలో తమకున్న కార్పొరేటర్ల సంఖ్య బలంతోపాటు అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్య ఎంత అవసరమనే కోణంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు చర్చించారు.

ఎక్స్ అఫిషియో సభ్యులు మినహా మిగతా సభ్యులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే.. జీహెచ్ఎంసీపై పట్టు జారకుండా ఉండేదుకు బీఆర్ఎస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

2020, డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. భారీగా డివిజన్లను కైవసం చేసుకొంది. దీంతో బంజారా హిల్స్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా జీ విజయలక్ష్మి ఎన్నికయ్యారు.

ఆమె బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేకే కుమార్తె కూడా కావడంతో.. గద్వాల్ విజయలక్ష్మిని మేయర్ పదవి వరించింది. అయితే 2023 ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు.

అలా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మి రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మిపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీకాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది

మరోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరింది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు.

ఇంకోవైపు గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరి సమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్ధమవుతోన్నారు.


## ముగిసిన కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం

హైదరాబాద్: కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజినీర్లు, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి వాటా, బోర్డు నిర్వహణపై భేటీలో చర్చించారు. టెలిమెట్రిక్ స్టేషన్ల ఏర్పాటుపై ఇరు రాష్ట్రాల అభ్యంతరాలపై సమావేశంలో చర్చకు వచ్చింది.భేటీ అనంతరం తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ మాట్లాడారు. "కృష్ణా జలాల్లో 66:34 నిష్పత్తిపై నిరసన తెలిపాం. రాష్ట్రంలో కృష్ణా పరివాహక ప్రాంతం 71 శాతం ఉంది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71 శాతం వాటా ఇవ్వాలి. 71 శాతం ఖరారు చేసే వరకు చెరి సగం వాటా ఇవ్వాలి. ప్రస్తుతం 66:34 నిష్పత్తి ప్రకారం కొనసాగిస్తామని బోర్డు ఛైర్మన్ తెలిపారు. పరిస్థితులను బట్టి వాటా పెంచే ప్రయత్నం చేస్తామని ఛైర్మన్ చెప్పారు. జలాల మళ్లింపు విషయాన్ని సమావేశంలో ప్రస్తావించాం. 11 ప్రాంతాల్లో టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరాం. టెలిమెట్రీల ఏర్పాటుపై వారంలో స్పందిస్తామని ఏపీ ఈఎన్సీ తెలిపారు" అని రాహుల్ బొజ్జ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 20 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్–ఒడిశా (సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. జనవరి 19 రాత్రి నుంచి ఇరువర్గాల మధ్య పలుమార్లు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు.

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తర్వాత కూడా కొనసాగుతోన్న ఆపరేషన్‌లో మరో 18మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇందులో వెయ్యి



మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది.

మృతుల్లో అలిపిరి ఘటన సూత్రధారి..

ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరిలో జరిగిన దాడి కేసులో చలపతి కీలక సూత్రధారి. చిత్తూరు జిల్లావాసి అయిన అతడిపై రూ.కోటి రివార్డు ఉంది.

## సౌత్ సొమ్ములతో నార్త్... సోకులు

జనాభా తగ్గడం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సమీప భవిష్యత్ లో చాలా రకాలుగా నష్టాలు, సవాళ్లు ఎదురవబోతున్నాయి. ఇక్కడి వ్యాపార గ్యాప్, ఉద్యోగాల గ్యాప్ ను ఉత్తరాది రాష్ట్రాలు ఫిలప్ చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్లంబింగ్ దగ్గర్నుంచి హౌస్ కన్స్ స్ట్రక్షన్, ఐటీ దాకా నార్త్ జనమే సౌత్ లో పెరుగుతున్నారు. ఇక సౌత్ స్టేట్స్ లో వ్యాపారాలు చేసేందుకు రాజస్థాన్, యూపీ సహా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. మంచి పొజిషన్ కు వెళ్తున్నారు. కారణం ఇక్కడ భారీ గ్యాప్ ఉండడమే. వాళ్ల రాష్ట్రాల్లో పోటీ ఎక్కువుండడం, జనాభా ఎక్కువుండడంతో సౌత్ కు తరలి వస్తూనే ఉన్నారు.రైట్ ఈ ఏడాది జనగణన జరగబోతోంది. ఇది 2026 దాకా కొనసాగుతుంది. ఆ లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన ఉండబోతోంది. అంటే జనం ఎక్కడ ఎక్కువుంటే అన్నేసి నియోజకవర్గాలు పెరుగుతాయన్న మాట. అదే జరిగితే జనం తక్కువగా ఉన్న సౌత్ లో నియోజకవర్గాల్లో పెద్దగా మార్పు ఉండదు. అదే టైంలో నార్త్ లో ముఖ్యంగా యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల విపరీతమైన జనాభాతో ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది. సీట్లు ఒక్కటే కాదు? నిధుల పంపిణీ కూడా జనాభా ఆధారంగానే జరుగుతుంది. ఇప్పుడు కూడా అలాగే నడుస్తోంది. అందుకే సౌత్ స్టేట్స్ చాలా టెన్షన్, అటెన్షన్ తో ఉన్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయజనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని, దక్షిణాది–ఉత్తరాది అనే చర్చ వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే దీనికి స్పష్టమైన విధాన రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. దేశ జనాభాలో సౌత్ స్టేట్స్ 18 శాతమే ఉన్నా.. జీడీపీలో వాటా 35శాతంగా ఉంది. అంతెందుకు తలసరి ఆదాయం విషయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాలే టాప్. కానీ ఏం లాభం? కేంద్ర నిధుల పంపిణీ మాత్రం జనాభా ఎక్కువున్న రాష్ట్రాలకే ఎక్కువ అన్న ఫార్ములా టోటల్ గా ఎఫెక్ట్ చూపుతోంది.1 970ల్లో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సౌత్ స్టేట్స్ పక్కాగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేయలేకపోయాయి. అదుపు చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్లాయి. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది. జనాభాను నియంత్రించుకుని ఇప్పుడు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. జన సంఖ్య అదుపు చేసుకోలేకపోయిన ఉత్తరాది రాష్ట్రాలు లాభపడే సీన్ ఏర్పడింది. అందుకే జనాభా ప్రాతిపదికన నిధుల బట్వాడా కాకుండా ఆర్థికంగా మంచి పర్ఫార్మెన్స్ చూపే ఆధారంగా ఇవ్వాలంటున్నారు. అది జరగాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి. కానీ ఇది చేసేదెవరు? దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల వాదన వినేదెవరన్న చర్చ జరుగుతోంది.. జనవరి నెలకు గానూ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాను ఎలా పంచిందో? మొత్తం లక్షా 73 వేల 30 కోట్లను 28 రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసింది. ఇందులో బిమారూ స్టేట్స్ అని నాలుగు రాష్ట్రాలకు పేరుంది. అవి బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. ఇందులో బిహార్ కు ఏకంగా 17 వేల 403 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,582 కోట్లు, రాజస్థాన్ కు 10 వేల 426 కోట్లు, ఇక ఉత్తరప్రదేశ్ కు ఏకంగా 31 వేల 39 కోట్లు పంచింది కేంద్రం. ఇది 2025 జనవరి పన్నుల వాటా లెక్కలు. ఇందులో టాప్ త్రీలో బిమారూ రాష్ట్రాలైన యూపీ, బిహార్, మధ్యప్రదేశే ఉన్నాయి. మరి ఆ రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్లింది గోరంత. తీసుకున్నవి కొండంత.నిన్న మొన్నటిదాకా భారత్ కు యువతే బలం, యువశక్తి ఎక్కువున్న దేశం అంటూ అంతా మాట్లాడుకునే వారు. కానీ ఇప్పుడు అది తగ్గుతోంది. ఇకపైనా తగ్గుముఖమే పడుతుందని పరిస్థితులు చెబుతున్నాయి. అందుకే గతంలో జనాభా నియంత్రణ అన్న వారే ఇప్పుడు కనండి బాబూ కనండి అంటున్నారు. కథ మార్చాల్సిన టైం వచ్చిందంటున్నారు. లేకపోతే పెను నష్టం తప్పదంటున్నారు. జనాభా పెరగకపోతే నిజంగానే అంత పెద్ద నష్టం ఉందా?జనాభా లెక్కల విషయంలో చైనా నుంచి మొదలు పెడుదాం. ఒకప్పుడు చైనా ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా ఉండేది. కానీ భారత్ దాన్ని అధిగమించింది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వరుసగా మూడో ఏడాది చైనాలో జనాభా తగ్గిపోయినట్లు లెక్కలు రిలీజ్ చేసింది. దీంతో అక్కడ భయాలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ఓవైపు వృద్ధుల జనసంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో పని చేసే యువత సంఖ్యలో తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. చైనా ఒక్కటే కాదు తూర్పు ఆసియాలో, జపాన్, సౌత్ కొరియా, హాంకాంగ్ లోనూ జనాభా పడిపోయింది. ఇందుకు కారణం పెరుగుతున్న ఖర్చులు, విద్య, ఉద్యోగం అనే సరికి పెళ్లిళ్లు, ఆ తర్వాత సంతానాలు వాయిదా పడుతున్నాయి. చైనాకు బలం ఆ దేశ జనాభానే. ప్రపంచంలో ప్రస్తుతం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది ఫస్ట్ ప్లేస్ కు రాకముందే వృద్ధుల సంఖ్య పెరిగి రివర్స్ అవుతుందన్న భయాలు వారిని వెంటాడుతున్నాయి. 2100 నాటికి చైనా జనాభా 73 కోట్లు ఉంటుందన్న అంచనాలు ఆ దేశ ఆర్థికవ్యవస్థకు పెను సవాళ్లే.ఇప్పుడు మనదేశం విషయానికొద్దాం. కొన్ని రాష్ట్రాల్లో విపరీతంగా జనాభా ఉంటే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం తగ్గుతోంది. సో ఆటోమేటిక్ గా జనాభా ఎక్కువున్న రాష్ట్రాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లేని వారంతా దక్షిణ భారత రాష్ట్రాలకు విపరీతంగా వలస వస్తున్నారు. ఇక్కడున్న జనాభా గ్యాప్ ను వలసలతో ఫిల్ చేస్తున్నారు. ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా సౌత్ ఇండియన్ స్టేట్స్ కట్టుదిట్టంగా ఆ రూల్ ను ఫాలో అయ్యాయి. ఇంటికి ఒకరు లేదా ఇద్దరి వరకే సంతానాన్ని సరిపెట్టారు. కానీ ఇప్పుడు అలాగే ఉంటే కుదిరే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ ఇదే మాట మాట్లాడుతున్నారుజనాభానే అసలైన ఆస్తి అన్నది ప్రస్తుతం డౌన్ ట్రెండ్ లో ఉన్న చైనా ఆందోళన చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆందోళన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే జనాభా లేకపోతే ఏ పనీ చేయలేని పరిస్థితి. సంపద సృష్టి, మ్యాన్ పవర్ జెనరేషన్ ఇవన్నీ తగ్గి మ్యాటర్ లేకుండా పోతుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు దాన్ని తీసేస్తామని పిల్లలు లేని వారికి పోటీకి అనర్హత విధిస్తామంటున్నారు చంద్రబాబు.భారత జనాభా 2060ల నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత అది క్రమంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఒక్కరిద్దరినే కనాలి. వారికి మంచి చదువు, మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్ కల్పించేలా చూసుకోవాలన్న కాన్సెప్ట్ తో చాలా మంది ఉంటున్నారు.

# వారసుల సక్సెస్ రేటు ఎంత...

విజయవాడ, జనవరి 21, ( రాజకీయ పార్టీలు వారసులకు పగ్గాలు అప్పగించడం పరిపాటి. ప్రధానంగా ప్రాంతీయ పార్టీల్లో వారసులదే పార్టీలో ఆధిపత్యం.తండ్రులు, తాతలు స్థాపించిన పార్టీలను వీరు సక్రమంగా జనంలోకి తీసుకెళ్లి సక్సెస్ అవుతున్నారా? లేదా? అంటే సక్సెస్ రేటు మాత్రం తక్కువగానే ఉందని చెప్పాలి. దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రాంతీయ పార్టీలను నెలకొల్పి తమ రాష్ట్రాల్లో అధికారాల్లోకి తెచ్చారు. కానీ వారసుల టైం వచ్చేసరికి మాత్రం పార్టీ వ్యవహారం మాత్రం తలకిందులవుతుంది. ఎక్కువ శాతం ఓటములు వారి ఖాతాల్లో పడుతున్నాయి. దీంతో వారసులు పార్టీని సక్రమంగా నడపలేకపోతున్నారని, తండ్రులే బెటర్ అన్న కామెంట్స్ పొలిటికల్ పార్టీల్లో ఉన్నాయి.. ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీని ములాయం సింగ్ యాదవ్ నుంచి పగ్గాలు అందుకున్న తర్వాత అధికారంలోకి ఒకసారి మాత్రమే అఖిలేష్ యాదవ్ పార్టీని తీసుకు రాగలిగారు. ఎక్కువ సార్లు ఓటమి చవి చూశారు. తన తండ్రి స్థాపించిన పార్టీని సక్రమంగా నడపలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బీహార్ లోనూ లాలూ ప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్ నేతృత్వంలో పార్టీని అధికారంలోకి తేగలిగారు. పలుమార్లు ముఖ్యమంత్రిగా కూడా ఆయన చేశారు. కానీ ఆయన తనయుడు తేజస్వి యాదవ్ చేతుల్లోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా ఓటమి అంచునే తిరుగుతూ ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని తీసుకుంటే ఇందిరాగాంధీ పరావాలేదనిపించారు. తర్వాత రాహుల్ గాంధీ ఓకేలా పార్టీని విజయం వైపు నడిపించారు. తర్వాత వారసురాలిగా సోనియా గాంధీ కూడా రెండు సార్లు అధికారంలోకి తేగలిగారు. తర్వాత రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండుసార్లు పార్టీ ఓటమి పాలయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో... మహారాష్ట్రలో శివసేన కూడా అంతే. బాల్ థాక్రే ఉన్న సమయంలో ఒక ఊపు ఊపిన శివసేన నేడు వారసుడు ఉద్ధవ్ థాక్రే హయాం వచ్చేసరికి డీలా పడింది. రేపు ఆయన వారసుడు ఆదిత్య థాక్రే ఏ మేరకు పార్టీని నడుపుతాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఒడిశాలో మాత్రమే తన తండ్రి స్థాపించిన పార్టీని ఐదు సార్లు అధికారంలోకి నవీన్ పట్నాయక్ తేగలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అలాగే కరుణానిధిని లెగసీని స్టాలిన్ ఒకసారి అందుకున్నారు. రెండోసారి ఆయన పార్టీని అధికారంలోకి తెస్తారా? అన్నది చూడాల్సి ఉంది. కర్ణాటకలోనూ దేవెగౌడ పలుమార్లు అధికారంలోకి తెచ్చిన జేడీయూను ఆయన తనయుడు కుమారస్వామి పార్టీని అధోగతి పాల్జేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఏతా వాతా తేలిందేంటంటే దేశంలో అన్ని రాష్ట్రాల్లో వారసులను జనం పెద్దగా ఆదరించలేదు. తెలుగు రాష్ట్రాల్లో... ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ వారసులు ఎవరూ రాజకీయాల్లోకి రాకపోయినా ఆయన వారసుడిగా చంద్రబాబు నాలుగుసార్లు అధికారంలోకి తెచ్చారు. అదే తన తండ్రి పేరు మీద అన్న తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణ నెగ్గుకురాలేకపోయారు. ఇక కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఆయన కుమారుడు జగన్ రెండుసార్లు ఓటమి పాలయి, ఒకసారి అధికారంలోకి తేగలిగారు. వైఎస్ కుమార్తె షర్మిల అయితే పార్టీ పెట్టడం, విలీనం చేయడం కూడా జరిగిపోయాయి. ఇక తాజాగా లోకేష్ కు కూడా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వాలని వినిపిస్తున్న డిమాండ్ కూడా సీనియర్ నేతలు చేస్తుండటంతో వారసుల సక్సెస్ రేటుపై చర్చ జరుగుతుంది. వారసులు ఎక్కువగా రాజకీయంగా విఫలమవుతున్నారన్నదే పొలిటికల్ ఫిగర్స్ చెబుతుండగా, సీనియర్ నేతలు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ప్రాపకం కోసం ప్రయత్నిస్తున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# లోకేశ్ కు డిప్యూటీ సీఎం డిమాండ్

## నష్టనివారణ చర్యల్లో టీడీపీ అధిష్టానం

విజయవాడ, జనవరి 21, మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించాలని టీడీపీ నేతల నుంచి వస్తోన్న డిమాండ్లపై పార్టీ అధిష్ఠానం కీలక ఆదేశాలు జారీ చేసింది. డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. ఈ అంశంపై ఎవరూ మీడియా ముందు బహిరంగ ప్రకటనలు చేయొద్దని సూచించింది. ఏ నిర్ణయమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుంటారని ప్రకటించింది. వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని ప్రకటనలో పేర్కొంది.సీఎం చంద్రబాబు వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు పర్యటనలో...కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదనను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మద్దతు పలికారు. లోకేశ్ కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అనంతరం పలువురు నేతలు ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎంను చేయాలని బహిరంగ వ్యాఖ్యలు చేశారు.టీడీపీ నేతలు ఒక్కొక్కరిగా బహిరంగ ప్రకటన చేస్తుండడంతో అధిష్ఠానం అలర్ట్ అయ్యింది. ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారు చెప్పడం సరికాదని టీడీపీ అధిష్ఠానం భావించింది. ఇలాంటి సున్నితమైన అంశాలపై కూటమి నేతలు కూర్చొని చర్చించి నిర్ణయం తీసుకుంటారని స్పష్టత ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నేతలను ఆదేశించింది.టీడీపీ నేతల డిమాండ్లకు జనసేన నేతలు కౌంటర్ గా స్పందించారు. పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని జనసేన నేతలు స్వరం పెంచారు. తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఈ అంశంపై స్పందించారు. తమ దృష్టిలో మెగా బ్రదర్స్ అంటే ముగ్గురు కాదని చంద్రబాబుతో కలిపి నలుగురు అనుకుంటున్నామన్నారు. లోకేశ్ ను డిప్యూటీ పదవిలో చూడాలని టీడీపీ కేడర్ కోరుకోవడంలో తప్పులేదని అన్నారు. అలాగే తాము పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు."పవన్ కల్యాణ్ ను సీఎం చూడాలని బడుగు బలహీన వర్గాలు కోరుకుంటున్నాయి. సీఎం, డిప్యూటీ సీఎం పదవుల విషయంలో ఎన్నికల ముందు అధినేతలు ఎలాంటి ఒప్పందంతో ఎన్నికలకు వెళ్లారో అదే కొనగిస్తే మంచిది. అనవసరంగా వైసీపీ నేతల మాటలకు ఊపిరి పోయకండి. వైసీపీలో కొంతమంది జేబులో మైకులు వేసుకుని తిరుగుతున్నారు. వాళ్లకు అవకాశం ఇవ్వవద్దు. పేర్ని నాని, రోజా జేబులో మైకులు వేసుకొని తిరుగుతున్నారు" – జనసేన నేత కిరణ్ రాయల్వివాదం ముదురుతుండడంతో టీడీపీ అధిష్టానం కల్పించుకుంది. డిప్యూటీ సీఎం వ్యవహారంపై ఎవరూ బహిరంగ ప్రకటన చేయొద్దని సూచించింది. ఏదైన ఉంటే కూటమి పార్టీలు కూర్చొని మాట్లాడుకుంటాయని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాన్ని పార్టీపై రుద్దవద్దని కోరింది. టీడీపీ అధిష్ఠానం ప్రకటనతో డిప్యూటీ సీఎం వివాదానికి ఫుల్ స్టాప్ పడుతుందో లేదో చూడాలి.

ఫ్యూచర్ సీఎం అంటూ భరత్ కామెంట్స్

ఏపీలో పదవుల కోసం కొట్లాట మొదలైంది. డిప్యూటీ సీఎం హోదా కోసం మొదలైన ఫైట్...ఇప్పుడు సీఎం స్థాయికి చేరింది. లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాల్సిందే అంటూ టీడీపీ నేతలు, మంత్రులు గట్టిగానే డిమాండ్ చేస్తున్నారు. పార్టీలో ఎవరికి నచ్చినా నచ్చకపోయినా లోకేశ్ భవిష్యత్ సీఎం అంటూ ప్రకటించేస్తున్నారు.



వ్యక్తిగత ప్రకటనలను పార్టీపై రుద్దొద్దని అధిష్టానం ప్రకటన వచ్చిన గంటల వ్యవధిలోనే మంత్రి టీజీ భరత్ సంచలన ప్రకటన చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందంతో దావోస్ వెళ్లిన మంత్రి టీజీ భరత్ లోకేశే భవిష్యత్ సీఎం అంటూ ప్రకటన చేశారు. దీంతో ఇప్పుడు లోకేశ్ డిప్యూటీ సీఎం చర్చ నుంచి సీఎంకు టర్న్ అయ్యింది.దావోస్ లో తెలుగు పారిశ్రామికవేత్తల సదస్సుల్లో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ...ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా భవిష్యత్ ముఖ్యమంత్రి లోకేశ్ అంటూ కుండబద్దలు కొట్టారు. "175 ఎమ్మెల్యేలు, 25 మంది లోక్ సభ ఎంపీలు, రాజ్యసభ ఎంపీల్లో స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి చదివిన వాళ్లు ఎవరూ లేరు ఒక్క లోకేశ్ తప్ప. లోకేశ్ చాలా ఉన్నత చదువులు చదివారు. ఆయనకు ఎప్పుడు ఏం చేయాలో పూర్తిగా తెలుసు. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా టీడీపీకి ఫ్యూచర్ లోకేశ్. కాబేయే ముఖ్యమంత్రి లోకేశ్" అని మంత్రి టీజీ భరత్ అన్నారు.

# వీఆర్ఎస్ బాటలో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్

విశాఖపట్టణం, జనవరి 21, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ బాటపట్టారు. ఇప్పటికే 460 మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నారు. ఈనెల 31 వరకు గడువుండటంతో మరికొంత మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునే అవకాశం ఉంది. దీంతో స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగుల సంఖ్య తగ్గుతోంది.రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని చెబుతున్నాయి. స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,444 కోట్లు కేటాయించామని, తద్వారా ప్రైవేటీకరణ ఆగుతుందని చెబుతున్నాయి. అయితే వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేయడంపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే దాదాపు ఏడేళ్లుగా పోస్టులు భర్తీ కాక దాదాపు ఏడు నుంచి ఎనిమిది వేల ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 1,218 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నారు. దీంతో ఆ 1,218 పోస్టులు ఖాళీ కానున్నాయి. 2018 నుంచి ఇప్పటి వరకు పోస్టుల భర్తీ జరగలేదు. దీంతో 2018 నాటికి ఉద్యోగుల దాదాపుగా 16,000 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 12,332కి తగ్గింది. వీఆర్ఎస్ వల్ల ఆ సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంది.2026 జనవరి తరువాత కూడా సర్వీసు ఉన్న ఉద్యోగులకు వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈనెల 15న ప్రారంభమైన వీఆర్ఎస్‌కు దాఖలు చేసే ప్రక్రియ ఈనెల 31 వరకు కొనసాగనుంది. ఇప్పటి వరకు 12,332 మంది ఉద్యోగుల్లో 2,950 ఎగ్జిక్యూటివ్, 9,382 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో గత నాలుగు రోజుల్లో 460 మంది వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నారు. వీరిలో 208 మంది ఎగ్జిక్యూటివ్, 252 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ వీఆర్ఎస్ పథకానికి రూ.500 కోట్లను కేంద్ర ప్రభుత్వం ప్రటించిందని వైజాగ్ స్టీల్ యాజమాన్యం చెబుతోంది.ఈ వీఆర్ఎస్ పథకంతో ఉద్యోగుల తగ్గుదలకు కారణం అవుతోంది. ఇప్పటికే భర్తీకాని భారీస్థాయిలో ఖాళీలు, మరోవైపు కాంట్రాక్ట్ ఉద్యోగులు రెన్యువల్ చేయకపోవడంతో ఉద్యోగుల కొరత ఏర్పడుతోంది. ఇప్పటికే 4,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల్లో 800 మందికి రెన్యువల్ చేయలేదు. దీంతో వారు పనిలో లేరు. ఇలా సిబ్బంది కొరత ఏర్పడితే స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది. ప్రస్తుతం రెండు ఫర్నేస్‌ల ద్వారా మాత్రమే స్టీల్ ఉత్పత్తి చేస్తోన్నారు. మూడో ఫర్నేస్ ఆగస్టు నాటికి అందుబాటులోకి వస్తోందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చెబుతున్నారు.అయితే మూడు ఫర్నేసులు ఉత్పత్తిలో పాల్గొనాలంటే, ఎక్కువ మంది ఉద్యోగులు, సిబ్బంది అవసరం అవుతారు. ప్రస్తుతం రోజుకు రెండు ఫర్నేసులు 15 వేల టన్నుల స్టీల్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. వాస్తవానికి రెండు ఫర్నేసులు సామర్థ్యం రోజుకు 14 వేల టన్నుల స్టీల్ ఉత్పత్తి మాత్రమే. కానీ ఉద్యోగులు, కార్మికులు కష్టంతో అధనంగా మరో 1,000 టన్నుల స్టీల్ ఉత్పత్తి జరుగుతోందని కార్మిక సంఘ నేత ప్రసాద్ తెలిపారు.లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఎల్‌టీఏలు నిలిపివేయడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు అధికారులకు ఆరు శాతం పెర్క్స్ తొలగించగా, కార్మికులకు హెచ్ఆర్ఏ నిలిపివేశారు. ఉక్కు క్వార్టర్ల నివాసులకు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇంత ఆర్థిక భార వేసినప్పటికీ జీతమైనా సరిగా వస్తుందా? అంటే అదీ లేదు. గత నాలుగు నెలలుగా యాజమాన్యం ఉద్యోగులకు 250 శాతం జీతం పెండింగ్‌లో పెట్టింది. పీఎఫ్ ట్రస్ట్, ఎస్ఏబీఎఫ్ ట్రస్ట్, త్రిఫ్ట్ సొసైటీలకు సుమారు రూ.1,000 కోట్లు బకాయిలు పడింది.మరోవైపు ఈ ఏడాది నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సక్రమంగా చెల్లించటం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో భయం, అభద్రతాభావం పెరిగింది. దీంతో వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నవారి సంఖ్య పెరుగుతోంది. అయితే మొదటి రెండు రోజులు దాఖలు చేసుకున్న వారి సంఖ్యతో పోల్చితే, పునరుద్ధరణ ప్యాకేజీ రూ.11,444 కోట్లు ప్రకటించిన తరువాత కొద్దిమేర తగ్గింది. అంతేతప్ప వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునేవారు మాత్రం ఆగడం లేదు. దీంతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.మరోవైపు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.11,444 కోట్లను కూడా ఎలా ఖర్చు చేస్తారనేదానిపై ఉద్యోగుల్లో, కార్మికుల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ఇప్పటికే ఎన్ఎండీసీకి 1,500 ఎకరాలను కుదవపెట్టడంతో వచ్చిన సుమారు రూ.2,250 కోట్లు, స్టీల్‌ప్లాంట్ భూమి అమ్మగా వచ్చిన రూ.260 కోట్లను యాజమాన్యం ఏం చేసిందో, ఎలా ఖర్చు చేసిందో అర్థం కావటం లేదని కార్మిక సంఘం నేతలు పేర్కొంటున్నారు. ఈ రూ.11,444 కోట్లు కూడా అలాగే దేనికిపడితే దానికి ఖర్చు చేస్తే, దానివల్ల స్టీల్‌ప్లాంట్‌కు ఉపయోగమేమీ ఉండదని అభిప్రాయ పడుతోన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.11,444 కోట్లు ఉపసమనం మాత్రమేనని, అంతేతప్ప ఇది పరిష్కారం కాదని సీఐటీయూ నేత సీహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. తాము మొదటి నుంచి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తోన్నామని తెలిపారు. ఆ రెండు జరగకుండా ఇంకా ఏదీ చేసినా అది శాశ్వత పరిష్కారం కాదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రెండు అంశాలపై మౌనం దాల్చుతున్నాయి. పైగా ఉద్యోగుల కొరత సృష్టించేందుకు వీఆర్ఎస్ పెట్టారని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలనుకుంటే వీఆర్ఎస్‌ను ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుమల

పది రోజులపాటు తిరుమలలో జరిగిన వైకుంఠ ద్వార దర్శనాలు ఆదివారం అర్ధరాత్రితో ముగిశాయి. సోమవారం వేకువజాము నుంచి సాధారణ దర్శనాలు మొదలయ్యాయి. కాగా, పది రోజుల్లో 6,83,304 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని, వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. హుండీ ద్వారా రూ.34.43 కోట్ల ఆదాయం లభించింది. సంక్రాంతి సందర్భంగా 14వ తేదీ అత్యధికంగా 78 వేల మంది శ్రీవారిని దర్శించుకోగా, రెండవరోజు ద్వాదశి రోజున అతితక్కువగా 53,013 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. కాగా, పెరిగిన రద్దీ నేపథ్యంలో సోమవారం దర్శనానికి సంబంధించి తిరుపతిలో జారీ చేసే స్లాటెడ్ సర్వదర్శనాలను టీటీడీ రద్దు చేసింది. దీంతో టోకెన్రహిత దర్శనాలు జరిగాయి.

## తెరపైకి మళ్లీ నామినేటెడ్ పదవులు

ఒంగోలు, జనవరి 21

ఏపీలో నామినేటెడ్ పదవులు మళ్లీ తెరపైకి వచ్చాయి. నామినేటెడ్ పదవులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ క్యాడర్ కూడ అదే తరహాలో త్వరగా పదవులను భర్తీ చేయాలని కోరుకుంటున్నారు. ఈ దశలో సీఎం చంద్రబాబు తన నివాసంలో పార్టీ ప్రధాన నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అసలు చర్చ ఎలా సాగిందంటే..రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా ఉంది. అంతేకాదు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు కూడ ఆయా జిల్లాల అద్యక్షులను, మంత్రులను, ఎమ్మెల్యేలను, నాయకులను, కార్యకర్తలను అభినందిస్తూ ట్వీట్ కూడ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 1,00,52,598 దాటడం ఎంతో గర్వకారణమని, రాజకీయ పార్టీల సభ్యత్వ నమోదులో ఇదో గొప్ప రికార్డుగా చంద్రబాబు అన్నారుకార్యకర్తల కష్టమే ఈ ఫలితం. కోటి మంది పసుపు సైన్యంతో పార్టీని తీర్చిదిద్దిన కార్యకర్తే పార్టీకి అధినేత. కార్యకర్తల పార్టీగా దినదిన ప్రవర్ధమానమై తెలుగుదేశం వర్ధిల్లుతోందని, ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న నారా లోకేష్ ను ప్రత్యేకంగా చంద్రబాబు అభినందించారు.అయితే ఏపీ కేబినెట్ భేటీ అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ మంత్రులు, ఎంపీలు, జోనల్ కోఆర్డినేటర్లతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. 7 నెలల పాలనా వ్యవహారాలు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు, పెట్టుబడులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, మెంబర్‌షిప్ కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజా స్పందన వంటి అంశాలపై నేతలతో చర్చించారు. అలాగే నామినేటెడ్ పదవుల భర్తీపై సైతం సుధీర్ఘ చర్చ సాగింది.సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీ చేస్తామని, పార్టీని నమ్ముకున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదంటూ చంద్రబాబు హామీ ఇచ్చారట. మంత్రులు, ఎంపీలు ఎప్పటికప్పుడు కార్యకర్తలను సమన్వయం చేసుకునే దిశగా కార్యాచరణ తయారీకి కూడ సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు జనంలోకి తీసుకువెళ్లే విధంగా మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తుండగా, ఆశావాహుల్లో మళ్లీ ఆశలు పుంజుకున్నాయి. అంతేకాకుండా జనసేన పార్టీలో సైతం నామినేటెడ్ పదవులు ఆశించేవారు కూడ తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

## హైడ్రా పుణ్యంతో కాలనీ పార్కు విముక్తి

అల్వాల్

హైడ్రా పుణ్యంతో మా కాలనీ పార్కు స్థలాన్ని కాపాడుకున్నామని సాయిబాబా నగర్ కాలనీవాసులు వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారి రంగనాథ్ కు, హైడ్రా బృందానికి, ఇందుకు కృషిచేసిన కాలనీవాసులు ఏసీపీ చంద్రశేఖర్, సంఘి శ్రీనివాస్ సుధాకర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి సాయిబాబాగర్ కాలనీలో సర్వే నంబర్లు 592, 593 వద్ద స్కేటింగ్ పార్క్ సుమారుగా 1600 చదరపు గజాల విస్తీర్ణంతో ఉంది. కొంతమంది కాలనీ సభ్యుల మద్దతుతో భూమిని ఆక్రమించారు. ఆక్రమణకు గురైన స్థలాన్ని.. వారి నుండి హైడ్రా అధికారులచే రికవరీ చేయబడింది. దీంతో పాటు కాంపౌండ్ వాల్ కోసం కాలనీ వాసులు కోరగా, జీహెచ్ఎంసీ అధికారులు రూ 10.5 లక్షల బడ్జెట్ మంజూరు చేయగా టెండర్లు మంజూరయ్యాయి. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. కాలనీ సహచరులు హైడ్రా బృందానికి మరియు ప్రత్యేకంగా రంగనాథ్ కు, హైడ్రా ఏర్పాటు చేసినందుకు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సినీ నటులు

తిరుమలతిరుమల శ్రీవారిని మంగళవారం రోజు పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు.. ఉదయం నైవేద్య విరామ సమయంలో హీరోయిన్ సంయుక్త మీనన్ , హీరో పూరి ఆకాష్, సింగర్ మంగ్లీ తదితరులు వేరువేరుగా స్వామివారిని దర్శించుకున్నారు.. దర్శనం అనంతరం వారికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేయగా పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని హీరోయిన్ సంయుక్తా మీనన్ అన్నారు.. దర్శనం అనంతరం సినీ తారలను చూసేందుకు వారితో సెల్ఫీలు దిగేందుకు ఆలయం వెలుపల అభిమానులు ఉత్సాహం చెప్పారు.. ప్రస్తుతం నాలుగు మూవీలు నిర్మాణ దశలో ఉన్నాయని స్వామివారి ఆశీస్సులు కోసం వచ్చినట్లు ఆమె తెలిపారు..

## చేర్యాల లో గ్రామసభ

సంగారెడ్డితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రరంభించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం సంగారెడ్డి నియోజకవర్గం లోని కంది మండలంలోని చేర్యాల గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడం కొరకు ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు ఎవరైనా కొత్త రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకోకుండా ఉంటే ఇప్పుడూ ఈ గ్రామసభలలో చేసుకోవొచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,కంది మండల్ ప్రెసిడెంట్ మోతిలాల్,అధికారులు పాల్గొన్నారు...

# టీటీడీ వ్యవహారాలపై మౌనం ఎందుకో..

తిరుమల, జనవరి 21, అధికారాన్ని సమర్ధంగా వినియోగించుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమవుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. సర్కారుకి వ్యతిరేకంగా అనవసర ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ నేతలు ఖండించలేక పోతుండటం కూటమి శ్రేణులకు మింగుడు పడటం లేదంట. తిరుమల వ్యవహారాలకు సంబంధించి వైసీపీ చేస్తున్న విమర్శలను కూటమి శ్రేణులు ఖండించ లేక పోతున్నాయి. దాంతో ప్రతి చిన్న విషయంపై రాద్ధాంతం చేస్తున్న వైసీపీ నేతల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఆరోపణలు గుప్పిస్తుంది.టీటీడీ పాలక్కవర్గం ఏర్పడిన అరు నెలల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో అనేక మార్పులు వచ్చాయి. సామాన్యుడి స్వామి దర్శనానికి పెద్ద పీట వేసారు. అదే సమయంలో వీఐపీల బ్రేక్ దర్శనాలు తగ్గించారు. మరో వైపు అన్నదానంలో మార్పులు తెచ్చారు. నాణ్యత కలిగిన భోజనాన్ని భక్తులకు పెడుతున్నారు. లడ్డూ ప్రసాద క్వాలీటి పెంచారు. సంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తుల పేరుతో కేవలం వీఐపీలకు మాత్రమే పెట్టే ప్రసాదాలను సామాన్యుడి వరకు తెచ్చారు. మరో వైపు దశాబ్దాల కాలంగా ఉన్న చెత్త సమస్యపై సీరియస్‌గా స్పందించారు. పాతుకుపోయిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. బ్రహోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. గరుడ సేవ నాడు ఏకంగా మూడు లక్షల మంది భక్తులకు మాడ వీధులలో స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు.అయితే ముగ్గురు అధికారుల నిర్లక్షానికి వీరు అరు నెలలుగా పడిన కష్టం వృధా అయింది. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టోకన్ల ఇష్యూ సందర్భంగా రామానాయుడు స్కూల్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అరుగురు మరణించారు. ఈ ఘటనలో వైఫల్యం క్యూలైన్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలు చూసిన టీటీడీ జేఈఓ అయిన ఐఏఎస్ గౌతమిరెడ్డితో పాటు అక్కడ టీటీడీ ఇన్ చార్జ్ గా ఉన్న డాక్టర్ హరినాథ్ రెడ్డి, డీఎస్పీ రమణ్ కూమార్ నిర్లక్ష్యం అడుగడుగునా కనిపించింది. వీరితో పాటు మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు ఎస్పీ సుబ్బారాయుడు, సీవీ అండ్ ఎస్ఓగా ఉన్న శ్రీధర్ పై బదిలీ వేటు వేశారు.మరో వైపు గతంలో లేని విధంగా ఇప్పుడు తిరుమల ప్రాంతాలలో నిరంతరం రెడ్ శ్యాండిల్ టాస్క్ ఫోర్స్.. అటవీ శాఖలు సంయుక్తంగా రెగ్యులర్ గా కూబింగ్ నిర్వహిస్తుండటంతో పెద్ద ఎత్తున స్మగ్లర్లు బయటపడుతున్నారు..గతంలో లేని విధంగా తనిఖీ లు నిర్వహించడం వల్లనే ఇది జరుగుతుందని అంటున్నారు. గతంలో తిరుమలలో పలుమార్లు గంజాయితో పాటు మాంసం, మద్యం పట్టుబడ్డాయి. అయితే వీటిపై అరోజు ఎవ్వరు మాట్లాడిన వారిపై ఎదో ఒక రంగంగా ప్రతీకార చర్యలు తీర్చుకున్నారు. కేసులు పెట్టి వేధించారు. మీడియాను సైతం కంట్రోల్ చేయాలని చూశారుచిరుత పులి దాడి విషయంలో జరిగింది కూడా అందరికీ తెలుసు.. క్యూలైన్లలోని భక్తులకు కనీసం అన్న ప్రసాదం కూడా పంపిణీ చేయలేదనే విమర్శలున్నాయి. కరోనా తర్వాత టోకెన్ లేనిదే తిరుమలలోకి ప్రవేశం లేకుండా పోయింది. గోవింద రాజ సత్రాల వద్ద తొక్కిసలాట ఘటనలో పలువురు గాయపడిన తర్వాతనే సర్వ దర్శనానికి అనుమతి ఇచ్చారు. పులి పేరుతో కాలినడకన అలిపిరి మార్గాన వెళ్ళే భక్తులకు టోకెన్స్ అపేసారు. ఇక లడ్డూ రేట్లు పెంచి, క్వాలీటి తగ్గించారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో జరిగిన తొక్కిసలాట ఘటనను వైసీపీ ఆయుధంగా మలుచుకోవాలని చూసింది. లడ్డూ కౌంటర్ లో షార్ట్యూ సర్క్యూట్ వల్ల ప్రమాదం అన్నది మాములు వ్యవహారం. దానిపై కూడా వైసీపీ హడావుడి చేసింది. గతంలో వైసీపీ హయాంలోనే లడ్డూ కౌంటర్ల లో సిస్టమ్స్ అపరేషన్ ప్రారంభమైంది. అందుకు సంబంధించి అప్పట్లో పనిచేసిన అధికారులు ఇప్పుడు ఉన్నారు. అయితే వీటిన్నంటి విషయంలో కూటమి నేతలు మౌనంగా మాట్లాడకుండా ఉన్నారు. జిల్లాలో 13మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంఎల్ సిలు, కార్పొరేషన్ చైర్మన్లు, మరో వైపు ముగ్గురు పార్లమెంటు అధ్యక్షులు, అధికార ప్రతినిధులు ఉన్నారు.ఇంతమంది ఉన్నప్పటికీ వై ఎవ్వరు కనీసం నోరు తెరవడం లేదు.. మాట్లాడితే తిరుపతి జనసేన ఇన్ చార్జ్ కిరణ్ రాయల్ తప్ప మిగతా వారెవ్వరూ వైసీపీ విమర్శలకు కౌంటర్లు ఇవ్వడం లేదు. అయితే వైసీపీ నేతలు మాత్రం ప్రతి రోజు ఏదో ఒక హడావుడి చేసస్తూ అటు కూటమి ప్రభుత్వం, ఇటు టీటీడీ బోర్డుపై ధ్వజమెత్తుతూనే ఉన్నారు. తమ మీడియాతో పాటు అనుబంధ మీడియా, ఇతర గ్రూపులలో పెద్ద ఎత్తున సోషియల్ మీడియాలో కొండపై పాపాలు జరిగిపోతున్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు.వైసీపీ విమర్శలు చేస్తున్నా కూటమి నాయకులు పట్టుపట్టనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. తిరుపతి టీడీపీ నేతలు అయితే తమకు పదవులు లేవు.. కనీసం గుర్తింపు కూడా లేనప్పుడు ఎందుకు మాట్లాడాలి అంటున్నారంట. ఎమ్మెల్యేలు కూడా ఎవరూ నోరు విప్పడం లేదు. సీనియర్ నేత అమర్‌నాథ్ రెడ్డి సైతం మౌనంగానే ఉంటున్నారు. విపక్షం విమర్శలకు కౌంటర్లు ఇవ్వాల్సిన కూటమి నేతలంతా మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తుండటం మిత్రపక్షాల కేడర్‌కు మింగుడుపడటం లేదంట. ఇది ఇలాగే కొనసాగితే కార్యకర్తలలో అత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని ముఖ్యంగా తిరుపతి లాంటి కీలకమైన చోట పార్టీ కి దిక్కూ దివాణం లేకుండా పోతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# జగన్ జన్నాల్లోకి వచ్చేది ఎప్పుడు

నెల్లూరు, జనవరి 21, వైసీపీ అధినేత వైఎస్ జగన్ జనవరి మూడో వారం నుంచి జిల్లాల పర్యటనలు చేస్తానంటూ ఆర్భాటంగా ప్రకటించారు. కానీ ఇంత వరకూ జగన్ దానికి సంబంధించిన అప్ డేట్ ఇవ్వలేదు. జగన్ ఇంకా లండన్ లోనే ఉన్నారు. ఆయన వచ్చి ఎప్పుడు జిల్లాల పర్యటనలు చేస్తారన్న దానిపై నేతలకు కూడా క్లారిటీ లేదు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఎనిమిది నెలలు దాటుతుంది. అయితే ఈ ఎనిమిది నెలల కాలంలో కీలక నేతలు పార్టీని వీడి పోయారు. జగన్ బాగా నమ్మి దగ్గర తీసిన వ్యక్తులే దూరమయ్యారు. బాలినేని శ్రీనివాసులురెడ్డి, సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య ఇలా ఒక్కరేమిటి నిన్నటి నిన్న పార్టీ అధికార ప్రతినిధి రవిచంద్రారెడ్డి కూడా పార్టీని వీడారు.. జగన్ తాడేపల్లి ఇంట్లోనో, బెంగళూరులోనో ఉంటే ఇక నేతలు మిగలరన్నది పార్టీ నేతల అభిప్రాయం. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అనేక మంది నేతలు వెళ్లిపోతున్నా వారిని పట్టించుకోలేదు. అవంతి శ్రీనివాసరావు, ఆళ్లనాని, గ్రంధి శ్రీనివాస్ లు పార్టీని వదిలి వెళుతున్నా పట్టించుకోలేదు. తర్వాత నేతలకు తాను అవకాశం ఇవ్వాలని జగన్ భావించి ఉండవచ్చు. కానీ ఆ స్థాయి నేతలు వైసీపీకి ఎంత మేరకు దొరుకుతారన్నది ఇప్పుడు ప్రశ్న. జనంలో లేకుండా ఇంట్లోనో, కార్యాలయంలోనో కూర్చుంటే క్యాడర్ లో ఎలాంటి ధైర్యం ఉండదు. వారు కూడా ఇప్పటికే డీలా పడిపోయారు. నేతలే వెళ్లిపోతుంటే ఇక కార్యకర్తలు బయటకు వచ్చి ఆందోళన కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొంటారన్న ప్రశ్నకు అధినేత నుంచి సమాధానం లేదు. జిల్లా నేతలతో సమావేశాలను తాడేపల్లి పార్టీ ఆఫీసులో పెట్టి తాను జనవరి మూడోవారంలో జిల్లాల పర్యటన చేస్తానని ప్రకటించడంతో ఎక్కువ మంది ఆశలు పెట్టుకున్నారు. జనంలో ఉంటే కొంత పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే పార్టీలో ఉన్న నేతలు కూడా యాక్టివ్ గా లేరు. ఎవరో ఒకరిద్దరు మినహా నేతలందరూ దాదాపు మౌనంగానే ఉన్నారు. వారందరూ యాక్టివ్ కావాలంటే తిరిగి తమ పార్టీ అధినేత జగన్ జనంలోకి రావడమే పరిష్కారం అని క్యాడర్ భావిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఎనిమిది నెలలు కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్పడంలో వైసీపీ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది వైసీపీ సోషల్ మీడియా సయితం పూర్తిగా సైలెంట్ అయిపోయింది. ఇటు మీడియా మద్దతు లేక, జగన్ జనంలోకి రాక పార్టీ ఎలా బలోపేతం అవుతుందని కొందరు సీనియర్ నేతలు ప్రశ్నిస్తున్నారు. జనవరి మూడో వారంలో వస్తానని ప్రకటించడం ఎందుకు? తర్వాత రాకుండా ఆయన దానిని దాటవేయడం ఎందుకు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయిన వెంటనే చంద్రబాబు ఒక్కరే జిల్లాల పర్యటనకు వెళ్లారు. అనేక కార్యక్రమాలతో ప్రజల వద్దకు వెళ్లి వారికి ప్రజల వైఫల్యాలను చెప్పగలిగారు. దీంతోనే 2024లో ఆయనకు సక్సెస్ దక్కిందన్నది వాస్తవం. మరి జగన్ కు ఏమయింది? ఎందుకిలా పార్టీని ఇలా గాలికి వదిలేశారన్నది నేతలకే అర్థం కాకుండా ఉంది

## నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు వర్ధంతి నేడు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అక్కినేని నాగేశ్వరరావు తెలుగు నటుడు, నిర్మాత. వరి చేలలో నుండి, నాటకరంగం ద్వారా కళారంగం లోకి వచ్చిన వ్యక్తి. తెలుగు సినిమా తొలినాళ్ళ అగ్రనాయకులలో ఒకడు. నాటకాలలో స్త్రీ పాత్రల ద్వారా ప్రాముఖ్యత పొందాడు. అతడు నాస్తికుడు.

ప్రముఖ చిత్రనిర్మాత ఘంటసాల బలరామయ్య విజయవాడ రైల్వే స్టేషన్లో అక్కినేనిని చూసాడు. ఆ తరువాత సినిమాలకు పరిచయం చేసాడు. ధర్మపత్ని సినిమాతో అతడి సినీజీవితానికి తెరలేచింది. అప్పటినుండి రకరకాల తెలుగు, తమిళ సినిమాలలో 75సంవత్సరాల పైగా నటించాడు. ఎన్. టి. ఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా గుర్తించబడ్డాడు.

మూడు ఫిల్మ్ ఫేర్ తెలుగు అత్యుత్తమ నటుడు పురస్కారాలు అందుకున్నాడు. భారతీయ సినిరంగంలో చేసిన కృషికి దేశంలో పౌరులకిచ్చే రెండవ పెద్ద పురస్కారమైన పద్మ విభూషణ్తో పాటు భారత సినీరంగంలో జీవిత సాఫల్య పురస్కారమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందాడు.అక్కినేని నాగేశ్వరరావు కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో 1924 సెప్టెంబర్ 20 న అక్కినేని వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్ననాడే నాటకరంగం వైపు ఆకర్షితుడై అనేక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించాడు. అక్కినేనితో అన్నపూర్ణ వివాహం 1949 ఫిబ్రవరి 18న జరిగింది. ఆమె పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో 1933 ఆగస్టు 14న జన్మించింది. వారికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు -అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, సరోజా. భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించాడు. అన్నపూర్ణ స్టూడియోస్ బేనర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహ పలువురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశాడు.

అక్కినేని నాగేశ్వరరావు 91 సంవత్సరాల వయసులో 2014, జనవరి 22 న మరణించాడు. అర్ధరాత్రి దాటాక ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు 2.45 గంటల సమయంలో బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రి తీసుకువెళ్ళారు. పదినిమిషాలకే వైద్యుల బృందంతో పరిశీలించగా మృతిచెందారని నిర్ధారణ అయింది.

# కాక రేపుతున్న అమిత్ షా టూర్

విజయవాడ, జనవరి 21, (ఏపీలో అమిత్ షా పర్యటన సాగింది.. ముగిసింది. కానీ ఆ పర్యటన తాలూకు నీడలు మాత్రం కాక రేపుతున్నాయి. ఒకే నెలలో పీఎం మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సాగింది. దీని వెనుక పెద్ద కథే ఉందని వైసీపీ విస్తృత ప్రచారం చేస్తోంది. పీఎం పర్యటన ఏమో కానీ, అమిత్ షా పర్యటన గురించి మాత్రం పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.ఏపీ పర్యటన నిమిత్తం అమిత్ షా వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సంధర్భంగా ముందుగా సీఎం చంద్రబాబు ఇంటికి ఆయన వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఇద్దరు కూడ ఉన్నారు. వీరితో అమిత్ షా చర్చలు గోప్యంగా సాగినా, బయట మాత్రం ప్రచారం వాడివేడిగా జరిగిందంటూ సాగుతోంది. లోకేష్ పై ఫిర్యాదులు వచ్చాయని, పవన్ కళ్యాణ్ కు సముచిత స్థానం ఉండాల్సిందేనని అమిత్ షా తెగేసి చెప్పినట్లు ప్రచారంలో ఉంది. ఈ ప్రచారం సాగిస్తున్నది కూడ ఎవరో కాదు సాక్షాత్తు వైసీపీ నేతలేమాజీ మంత్రి అంబటి రాంబాబు ఇదే విషయంపై మాట్లాడారు. అసలు జరిగిన విషయాన్ని వదిలి, టీడీపీ ఏవేవో ప్రచారం సాగిస్తుందన్నారు. అంతేకాదు లోకేష్ ను కంట్రోల్ చేయండని అమిత్ షా చెప్పినట్లు తనకు తెలిసిందంటూ అంబటి చెప్పడం విశేషం. అయితే ఇదే విషయంపై టీడీపీ మరో ప్రచారం సాగిస్తోంది. మాజీ సీఎం జగన్ ఆస్తుల గురించి అమిత్ షా అడిగినట్లు, ఇప్పుడు జగన్ ఏం చేస్తున్నారని అడిగారని సోషల్ మీడియా వేదికగా ముమ్మర ప్రచారం జరుగుతోంది.అమిత్ షా



మాత్రం కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తే, వైసీపీ మాత్రం భిన్నరీతిలో ప్రచారం సాగించడంపై టీడీపీ వాటిని తిప్పికొట్టేందుకు శ్రమిస్తోందని చెప్పవచ్చు. అక్కడ భేటీ రహస్యంగా సాగితే ఈ ప్రచారాలు మాత్రం పెద్ద తలనొప్పులు తెస్తున్నాయట టీడీపీకి. అలాగే తిరుమల వరుస ఘటనల గురించి కూడ, అమిత్ షా ఆరా తీయడం అందరికీ తెల్సిన విషయమే. ఏదిఏమైనా అమిత్ షా పర్యటన అనంతరం లోకేష్ గురించి ఆగ్రహం అంటూ వైసీపీ, జగన్ గురించి ఆరా తీశారని టీడీపీ ప్రచారం సాగిస్తుండగా, అసలు విషయం మాత్రం అక్కడ భేటీలో పాల్గొన్న వారికే ఎరుక. దీనితో నారా లోకేష్, జగన్ ఇద్దరూ అమిత్ షా టూర్ టెన్షన్ లో ఉన్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం ఊపందుకుంది.

## మునిసిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ నేతల బైఠాయింపు

నల్గోండ నల్లగొండ మున్సిపల్ కమిషనర్ పక్షపాత వైఖరికి నిరసనగా కమిషన్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. కమిషనర్ వచ్చేవరకు బిఆర్ఎస్ కార్యాలయంలో వేచి ఉంటామని, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ కౌన్సిలర్ మారగోని గణేష్ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి తదితరులు బైఠాయించారు. పోలీసులు వచ్చి బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా బయటికి ఈడ్చుక వెళ్లారు.

# ఆందోళన అవసరం లేదు అందరికీ లబ్ధి చేకూరుతుంది

## ప్రజాపాలన గ్రామసభల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ,ఘణపురం మండలం ఉప్పర్ పల్లి, పెద్దమందడి మండల చీకరుచెట్టు తండా, ముందరి తండాలలో నిర్వహించిన గ్రామసభల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, లతో కలిసి గ్రామసభల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు

గ్రామాలలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొని అర్హత గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,ఆయా మండలాల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తాసిల్దార్లు వ్యవసాయ అధికారులు ప్రత్యేక ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడ్డ మహానాయకుడు స్వామి రామానంద తీర్థ

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

స్వామి రామానంద తీర్థ స్వాతంత్ర సమరయోధుడు, హైద్రాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడ్డ మహానాయకుడు, భారత పార్లమెంట్ మాజి సభ్యుడు, సన్యాసి, కార్మిక నాయకుడు, విద్యావేత్త.

ఈయన అసలు పేరు వెంకటరావు ఖేడ్గీకర్. తండ్రి భావూరావు, తల్లి యసుబాయి. 1903 అక్టోబరు 3వ తేదీన అప్పటి హైదరాబాదు సంస్థానంలోని గుల్బర్గా జిల్లా, ఝువర్గీ తాలూకా సింధ్గీ గ్రామంలో ఆయన జన్మించారు. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే 1920 జూలై 31 వ తేదీ రాత్రి లోకమాన్య బాలగంగాధర తిలక్ కాలధర్మం చెందారన్న వార్త విని బ్రహ్మచారిగా తన జీవితాన్నంతా మాతృభూమి సేవకే అంకితం చేయగలను అని ప్రతిజ్ఞ చేసి, ఆ ప్రకారమే ఉండిపోయిన ధీరోధాత్తుడు ఆయన. కళాశాల చదువుకు స్వస్తి చెప్పి, పూనాలోని తిలక్ విద్యాపీఠ్‌లో మూడేళ్ళు అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, దాని క్రమాభివృద్ధి అనే అంశంపై సిద్ధాంత వ్యాసం రాసి పూనా విశ్వవిద్యాలయానికి సమర్పించి ఎం.ఏ పట్టాని పొందారు.

తొలుత కార్మిక రంగంలో పనిచేసి, కారాగార శిక్ష అనుభవించి ఆరోగ్యం అనుకూలించక, మరాఠ్వాడాలో ఉస్మానాబాదు జిల్లాలోని హిప్పర్గిలో నెలకొల్పబడిన జాతీయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులై, ఆరు సంవత్సరాలపాటు ఆ విద్యా సంస్థను గురుకుల పద్ధతిపై చక్కగా ఆయన నిర్వహించారు. 1932లో స్వామి నారాయణ అనే గురువు వీరికి 'విద్వత్ సన్యాసం ' అనే పద్ధతి ప్రకారం సన్యాస దీక్ష ఇచ్చి, ఈయనకు 'స్వామీ రామానంద తీర్థ' అని నామకరణం చేశారు. 1938లో రాజకీయరంగంలోకి ప్రవేశించి ఆయన మహారాష్ట్ర పరిషత్తుకు కార్యదర్శిగా పనిచేసి, ఆ సంవత్సరమే తన నివాసాన్ని మోమినాబాదు నుంచి హైదరాబాదుకు ఆయన మార్చారు. స్టేట్ కాంగ్రెస్ అనే సంస్థను నెలకొల్పడానికి స్వామిజీ ప్రయత్నం చేస్తుండగా, స్టేట్ కాంగ్రెస్ సంస్థను నిజాం ప్రభుత్వం 1938 సెప్టెంబర్లో నిషేధించింది.

ఆ నిషేధాజ్ఞలకు నిరశనగా స్వామి రామానంద తీర్థ హైదరాబాదులో 1938 అక్టోబరు 27వ తేదీన సత్యాగ్రహం చేయగా ప్రభుత్వం ఆయన్ను బంధించి, 18 నెలలు కఠిన శిక్షనమలుచేశారు. స్టేట్ కాంగ్రెస్ సంస్థపై నిషేధం తొలగించని కారణంగా, తాను వ్యక్తిగత సత్యాగ్రహం చేస్తానని స్వామిజీ అప్పటి హైదరాబాద్ నిజాం ప్రభుత్వానికి తెలియచేయగా, 1940 సెప్టెంబర్ 11 వ తేదీన ఆయనను బంధించి, ప్రజారక్షణ నిబంధనల క్రింద నిజామాబాద్ కారాగారంలో నిర్బంధంలో ఉంచారు. 1942-1950 సంవత్సరాల మధ్య హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు. దేశీయ సంస్థానాల మహాసభ కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. 1942 ఆగస్ట్‌లో క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానం ఆమోదింపబడ్డ బొంబాయి కాంగ్రెస్ సభలో పాల్గొని షోలాపూర్ నుంచి వీరు తిరిగిరాగానే ఆయనను నిజాం ప్రభుత్వం బంధించి1943 డిసెంబరులో విడుదల చేసింది.

హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావాలని ఉద్యమాన్ని ప్రారంభించినందుకు ఆయనను 1948 జనవరిలో బంధించి, అనేక జైళ్ళల్లో ఉంచారు. నిజాం సైన్యం భారత ప్రభుత్వ సైన్యానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్ 17వ తేదీన రామానంద తీర్థ స్వామి నిర్బంధం నుండి విడుదల పొందారు.

రామానంద తీర్థ నాందేడ్‌లోని పీపుల్స్ కాలేజి వ్యవస్థాపకులు. హైదరాబాదు ఖాదీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి అధ్యక్షులుగాను, 1952లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగాను ఆయన పనిచేశారు.

1952 నుండి 1962 వరకు లోకసభ సభ్యులుగా ఉన్నారు. 1953లో హైదరాబాదు నగరంలో ప్రప్రథమంగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభకు స్వామిజీ ఆహ్వానసంఘాధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషా ప్రాతిపదికపై విభజించాలని 1953లోనే గట్టిగా కోరిన స్వామిజీ ఎనిమిది తెలంగాణా జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుండి విడిపడ్డ ఆంధ్ర ప్రాంతంలో కలిపేసి తెలుగు ప్రజల చిరకాల వాంఛయైన విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటన చేశారు.

# ఎయిర్ అంబులెన్స్, కార్... రెడీ

ముంబై, జనవరి 21, ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఆటో రంగ కంపెనీలు అనేక కార్లు, స్కూటర్లు, సోలార్ ఈవీలను విడుదల చేశాయి. ఇంకా మరిన్ని కార్లను ప్రవేశపెట్టనున్నాయి. కానీ వీటన్నింటి మధ్య ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ సరళా ఏవియేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ ప్రోటోటైప్ జీరో ఎయిర్ టాక్సీని ప్రవేశపెట్టింది. దీనిపై అభిమానుల్లో చాలా చర్చ జరుగుతోంది. ఈ టాక్సీ ప్రత్యేకత ఏమిటో ఈ కథనంలో చూద్దాం.చెందిన సరళ ఏవియేషన్ కంపెనీ ఎయిర్ టాక్సీ ని ఆవిష్కరించింది. ఈ టాక్సీ గంటకు 250 కి.మీ వేగంతో ప్రయాణించగలదు. ఇది తక్కువ దూర ప్రయాణాలకు మాత్రమే అని కంపెనీ తెలిపింది. ఇది 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. గరిష్టంగా 680 కిలోల భారాన్ని మోయగలదు.సరళా ఏవియేషన్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అడ్రియన్ ష్మిత్ మాట్లాడుతూ.. జీరో అనేది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు. భారతదేశంలో పట్టణ చలనశీలతను పునర్నిర్వచించాలనే మా దార్శనికతను ఇది ప్రతిబింబిస్తుంది. దీని కారణంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లోని ప్రజలు తక్కువ దూరం ప్రయాణించడానికి ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం ఉండదు. ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు ప్రయాణించగలుగుతారు. 2028 నాటికి బెంగళూరులో ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందిసరళా ఏవియేషన్‌ను అక్టోబర్ 2023లో అడ్రియన్ ష్మిత్, రాకేష్ గావోంకర్, శివం చౌహాన్ స్థాపించారు. ఈ స్టార్టప్ ఇటీవల యాక్సెల్ నేతృత్వంలోని సిరీస్ ం నిధులలో 10 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ కూడా పాల్గొన్నారు.

# దివ్యాంగ ఫించన్లపై సర్వేలు. పరీక్షలు

విశాఖపట్టణం, జనవరి 21, కూటమి ప్రభుత్వం పింఛన్లపైఫోకస్ చేసింది. ప్రభుత్వం 14 రకాల సామాజిక పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. తాము అధికారంలోకి వస్తే 3000 రూపాయల పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తాన్ని అందించారు. మూడు నెలల బకాయి తో పాటు చెల్లించారు. మరోవైపు కొత్త పింఛన్ల జారీకి సంబంధించి ప్రక్రియ ప్రారంభించారు. అయితే ఇప్పటికే అందిస్తున్న పింఛన్లలో భారీగా బోగస్ ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా వికలాంగుల పింఛన్లకు సంబంధించి చాలా రకాల అనుమానాలు ఉన్నాయి. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వికలాంగ పింఛన్లు పొందారు అన్నది ప్రధాన ఆరోపణ. దానిపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం. బోగస్ పింఛన్లు తొలగించి కొత్త వాటిని అందించేందుకు కసరత్తు చేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల కు సంబంధించి దివ్యాంగ పింఛన్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఇందులో చాలామంది తప్పుడు వైకల్య ధ్రువపత్రాలు పెట్టి పింఛన్లు పొందుతున్నారన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా వచ్చాయి. దీంతో విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ప్రయోగాత్మకంగా కొన్ని సచివాలయాల పరిధిలో తనిఖీలు చేపట్టింది. దివ్యాంగ పింఛన్లలో భారీగా బోగస్ ఉన్నట్లు తనిఖీల్లో తేలింది. అందుకే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ పింఛన్లకు సంబంధించి తనిఖీ జరుగుతోంది. బోగస్ అని తేలితే వెనువెంటనే తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం తనిఖీలు జరుగుతుండడంతో బోగస్ లబ్ధిదారుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోందిసాధారణంగా దివ్యాంగ పింఛన్లకు సంబంధించి.. మూడు విభాగాలుగా విభజించారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతూ మంచానికి పరిమితమైన వారికి ప్రభుత్వం 15000 రూపాయలు కింద పింఛన్ మొత్తాన్ని అందిస్తోంది. ప్రస్తుతం వీరిని ముగ్గురు వైద్యులతో కూడిన బృందం పరిశీలిస్తోంది. అక్కడికక్కడే వారి ఆరోగ్య వివరాలను నమోదు చేసే ప్రక్రియ సైతం కొనసాగుతోంది. అయితే చాలామంది అర్హత లేని వారికి సైతం 15 వేల రూపాయల చొప్పున పింఛన్ అందుతున్నట్లు గుర్తిస్తున్నారు. ఇంకోవైపు తీవ్ర వైకల్యంతో బాధపడుతున్న వారికి పదివేల రూపాయలు చొప్పున అందిస్తున్నారు. దీనిలో ఎక్కువ మంది అనర్హులు ఉన్నట్లు తాజాగా చేస్తున్న తనిఖీల్లో బయటపడుతోందిఇంకోవైపు వైకల్యంతో బాధపడుతున్న సాధారణ మనుషులకు 6000 రూపాయలు చొప్పున పింఛన్ అందిస్తున్నారు. అయితే ఇందులో సైతం ఎక్కువమంది బోగస్ ఉన్నట్లు తెలుస్తోంది. వీరందరికీ సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. గతం మాదిరిగా గుంప గుత్తిగా కాకుండా.. నిర్దిష్టమైన కొంతమందికి ముందుగానే సమాచారం ఇస్తున్నారు. వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేస్తున్నారు. అయితే వీరిలో సైతం భారీగా బోగస్ లబ్ధిదారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ప్రత్యేక నమోదు ప్రక్రియ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారుఅయితే పింఛన్ల తనిఖీప్రక్రియ మరో రెండు నెలల పాటు కొనసాగే అవకాశం ఉంది. అప్పటివరకు కొత్త పింఛన్లకు సంబంధించి జారీ ఉండకపోవచ్చు. బహుశా మార్చి నెలలో భారీగా ఉన్న ఈ బోగస్ పింఛన్ల తొలగింపు చేపట్టవచ్చు. ఇందుకు సంబంధించి అనర్హుల జాబితా కూడా ప్రకటించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. 18 లక్షల వరకు ఉన్న ఈ పింఛన్లలో సగానికి సగం బోగస్ అని ప్రచారం జరుగుతోంది. మరి ఈ తొలగింపు జాబితాలో ఎంతమంది ఉంటారో తెలియాలి

==========================

# టీడీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం.

విజయనగరం

విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి విజయనగరం ఇంఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్,ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, టీడీపీ నాయకులు హాజరయ్యారు.

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారు. గత పాలనలో సమస్యలపై విరోచితంగా పోరాటం చేసాం. గత ఐదు సంవత్సరాలు నిరంకుశ పాలన జరిగింది. ప్రతీ నియోజకవర్గంలో కూడా కార్యకర్తలు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. టిడిపి నాయకులకు,కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. గత ఐదు సంవత్సరాలు అన్ని వ్యవస్థలను నాశనం చేసారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకారంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నా,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన జరుగుతుంది. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది. త్వరలో విజయనగరం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయం నిర్మాణం జరగబోతుంది. విజయనగరం వెనుకబడిన జిల్లా అనే పదాన్ని తీసేయండి. ఈ జిల్లాలో అనేక సహజ వనరులు ఉన్నాయి. అభివృద్ధి జరుగుతున్న జిల్లాగా మార్చుదాం. చంద్రబాబు నాయుడు చేతులు మీదగా శంకుస్థాపన జరిగితే-ఆయన చేతుల మీదగానే ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ఎక్కువుగా చేసిన వారిని సభలో సత్కరించారుర.

# తప్పిన పింఛన్ కష్టాలు!

# వలస కూలీలు, వ్యాధిగ్రస్తులకు ఊరట

## మూడు నెలల కోసారి తీసుకునేలా వ్యసులుబాటు

## టిడిపి నేత బద్వేల్ మండల క్లస్టర్ ఇంచార్జ బిజీ వేముల రామచంద్రారెడ్డి

బద్వేలు, జనవరి 21,

వివిధ కారణాలతో ప్రతి నెల కొందరు లబ్ధిదారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందుకోలేకపోతున్నారు ఇలాంటి వారితో పాటు పింఛన్ దారులందరికీ కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించిందని బద్వేల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజీ వేముల రామచంద్రారెడ్డి అన్నారు. వరుసగా రెండు నెలలు తీసుకోకపోయినా మూడోనెలతో కలిపి మొత్తం తీసుకునేలా వెసులుబాటు కూటమి ప్రభుత్వం కల్పించింది కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పింఛన్ మొత్తాన్ని3 వేల నుంచి 4 వేలకు పెంచింది ఏప్రిల్ నుంచి జూన్ వరకు కలిపి జూలైలో లబ్ధిదారులకు 7 వేలు అందించింది. విభిన్న ప్రతిభావంతులకు 6 వేలు వ్యాధిగ్రస్తులకు తీవ్రత మేరకు 10 వేలు,15 వేలు అందజేస్తుంది. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా వలస కూలీల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం మూడు నెలలకు ఒకేసారి లబ్ధి పొందడానికి అవకాశం కల్పించింది 2019లో ఏర్పడిన వైకాపా ప్రభుత్వం మూడు నెలలకోసారి పింఛన్ పొందే విధానాన్ని రద్దు చేసింది. జీవనోపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారు చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లిన లబ్ధిదారులు ఆ నెలలో సొమ్ము వదులుకోవాల్సి వచ్చేది. దీన్ని కూటమి ప్రభుత్వం పునరుద్దరిస్తూమార్గదర్శకాలు జారీ చేసింది తక్షణం వీటిని అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. కడప జిల్లా వ్యాప్తంగా7 నియోజకవర్గాల్లో2,58,918 మంది పింఛన్దారులకు కోట్లు రు11,041.88 లక్షలు ప్రభుత్వం ప్రతినెల అందించనుంది అన్నారు. అలాగే బద్వేల్ నియోజకవర్గం లోని అర్బన్ రూరల్ ప్రాంతాల్లో వివిధ21 రకాల పింఛన్లు37,384 మంది పింఛన్దారులకు కోట్ల రు 15,91.09 లక్షలు పొందుతున్నారన్నారు.

×మార్గదర్శకాలు ఇలా:'

ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలలో పింఛన్ అందుకొని లబ్ధిదారులకు జనవరిలో రెండు నెలలు కలిపి మొత్తం చెల్లించనున్నారు. డిసెంబర్, జనవరిలో సొమ్ము తీసుకొని వారికి వరుసగా మూడు నెలల పాటు లబ్ధి పొందని వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి పింఛన్ నిలిపివేస్తారు. శాశ్వత వలసదారులు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఎంపీడీవోలు ద్వారా పింఛన్ నిలిచిన మూడు నెలల్లోపు పునరుద్ధరించడానికి దరఖాస్తు చేసుకోవచ్చు.వారికి బకాయిలు అందజేయకుండా ప్రభుత్వం అనుమతించిన నెల నుంచి పింఛన్ అందజేస్తారు.

×సద్వినియోగం చేసుకోవాలి:

ఉపాధి నిమిత్తం వలస వెళ్లేవారు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు నెలల కొక సారీ పింఛన్ తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రారెడ్డి కోరారు.

# కడప జిల్లా ఎస్పీగా అశోక్ కుమార్

బద్వేలు జనవరి 21,

ఉపాధ్యాయుడుగా పనిచేసి బెత్తం పట్టుకొని విద్యార్థులను బావి భారత పౌరులుగా తయారు చేసేందుకు కృషి చేశారు. ఇలాంటి వ్యక్తి బెత్తం వదిలిపెట్టి లాటి పట్టుకున్నారు. పోలీస్ శాఖలో చేరెందుకు ఆయన చాలా కష్టపడ్డారు. అనుకున్న లక్ష్యం సాధించారు. కడప డీఎస్పీగా అప్పట్లో పనిచేశారు. ఇప్పుడు ఆ జిల్లాకే ఎస్పీగా వస్తున్నారు. కడప డీఎస్పీగా ఉన్నప్పుడు రౌడీల

పని పట్టారు. ఎర్రచందనం రవాణా ఆట కట్టించారు. ఎర్రచందనం అక్రమంగా రవాణా చేసే పెద్ద మనుషుల పని పట్టా.రు సుమారు మూడు సంవత్సరాల పాటు కడప డీఎస్పీగా పని చేశారు. అనంతపురం జిల్లా నార్పాల గ్రామానికి చెందిన అశోక్ కుమార్ చాలా బాధ్యతగల పోలీసు అధికారి. ప్రభుత్వం సోమవారం రాత్రి పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. కడప ఎస్పీగా అశోక్ కుమార్ ను నియమించారు. కడపలో ఎస్పీగా పనిచేస్తున్న హర్షవర్ధన్ రాజు గత ఏడాది నవంబర్ ఎనిమిదో తేదీ బదిలీ చేసింది. ఈ బదిలీల్లో ఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుపతి ఎస్పీగా నియమించారు. కడప ఎస్పీగా ఉన్న హర్షవర్ధన్ రాజు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నియమించారు. కడప ఎస్పీగా వస్తున్న అశోక్ కుమార్ 2014 నవంబర్ 18వ తేదీ నుండి 2017 ఆగస్టు రెండో తేదీ వరకు కడప డీఎస్పీగా పనిచేశారు. ఒకటి రెండు రోజుల్లో కడప జిల్లా ఎస్పీగా అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరిస్తారని సమాచారం

# యువత ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలి

హైదరాబాద్

ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు అన్నింటిని వినియోగించుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆర్ వన్ గ్లోబల్ కన్సల్టెన్సీ సర్వీసెస్, ఆస్ట్రేలియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా కూకట్పల్లి లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విదేశాలలో ఆతిథ్య సేవలకై (హాస్పిటాలిటీ) ప్రత్యేక కోర్సు , మేనేజ్మెంట్ కోర్సులు నిర్వహిస్తూ హైదరాబాదులో సేవలందిస్తున్న ఆర్ వన్ గ్లోబల్ హాస్పిటల్ సర్వీసెస్ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సదవకాశాలను ఉపయోగించుకొని సంస్థ ద్వారా శిక్షణ పొంది పలు దేశాలను సేవలందించి ఉపాధి పొందాలన్నారు. ఇలాంటి అవకాశాలను వినియోగించుకోకపోవడం మన తప్పే అవుతుందన్నారు. హాస్పిటా లిటి తో పాటు రిటైల్ బిజినెస్ అమ్మకాలు మార్కెటింగ్ కమ్యూనికేషన్ రిక్రూమెంట్ ప్రయాణ రంగాలలో కూడా విద్యార్థుల నైపుణ్యాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఆర్ వన్ గ్లోబల్ సర్వీసెస్ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వృత్తిపరమైన అవకాశాలు కల్పించేందుకు శక్తిసామర్థ్యాలను ఏర్పాటు చేస్తుందని ఆర్ వన్ గ్లోబల్ సర్వీసెస్ డైరెక్టర్ నాగేశ్వరావు అన్నారు.

# నుమాయిష్ లో పార్కింగ్ దోపిడి ఎమ్మెల్యే రాజా సింగ్

హైదారబాద్

సిటీ నుంచి ఎగ్జిబిషన్ ను బయటికి పంపాలాన్నారు గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్. ఇక్కడ జరుగుతుంది మొత్తం స్కామే. ప్రభుత్వ స్థలం లో పార్కింగ్ పెట్టిన కుడా కారుకి 150 రూపాయలు బైక్ కి 60 రూపాయలు వసూలు చేస్తున్న పార్కింగ్ గుండాలని అన్నారు. ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫీస్ 50 రూపాయిలు ఉంటే దాని కన్నా ఎక్కువ రేట్ పార్కింగ్ ఫీస్ వసూలు చేస్తున్నారని జనాలు వాపోతున్నారు. ఇది చాలా దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిటీకి బయట 100 ఎకరాల్లో ఎగ్జిబిషన్ పెట్టండి అని ప్రభుత్వాన్ని కోరారు రాజా సింగ్.

45 రోజుల జరిగే ఎగ్జిబిషన్ వల్ల జనాలకి ఎంత ఇబ్బంది కలుగుతుంది. ట్రాఫిక్ జామ్ వలన ఎంతో వేలాది మంది ఇబ్బంది పడుతున్నారు. రేవంత్ రెడ్డి ఎగ్జిబిషన్ ని ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ చేయండని అన్నారు.

# జలాల్ పూర్ గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరిజనవరి 21,

యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలో మొదటి గ్రామ సభలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోఎన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చాలా వరకు గ్రామాల్లో ప్రభుత్వం తీసుకోవచ్చునా సంక్షేమ పథకాలకు అర్హులైన నిరుపేదలు దరఖాస్తు చేసుకోకపోవడంతో ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అందుకే గ్రామ సభలు ఏర్పాటు చేసి తిరిగి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గుట్ట ఒకటో వార్డులో గ్రామసభ

యాదాద్రి భువనగిరి జనవరి 21,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేపై యాదగిరిగుట్ట పట్టణంలో ఒకటో వార్డులో గ్రామ సభ ఏర్పాటు చేశారు. వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు రానివారు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సుధా తెలిపారు. ఈ గ్రామసభలోమున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు...

# పటాన్ చెరు ఎమ్మెల్యేకి చేదు అనుభవం

పటాన్ చెరుపటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి చేదు అనుభవం ఎదురయింది. బొల్లారంలో రోడ్డు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెళ్లారు. అక్కడ స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డిని అడ్డుకున్నారు. మంత్రి దామోదర తో రోడ్డు ప్రారంభించాలి అనుకుంటే ఎమ్మెల్యే ఎలా ప్రారంభిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే అనుచరుల వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు.

# హుస్నాబాద్ గ్రామసభల్లో రగడ

సిద్దిపేట హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజా పాలన వార్డు సభలు జరిగాయి. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో పేర్లు రాలేదని పలు వార్డుల్లో కొంతమంది వార్డు ప్రజలు ఆందోళనకు దిగారు.

ఒకే కుటుంబంలో ఇద్దరికీ, స్థానికంగా లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇందిరమ్మ ఇండ్ల విషయమై బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కాసేపు గొడవ జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లలో పేర్లు రానివారు వార్డు సభలో దరఖాస్తు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్, చైర్మన్ సద్ది చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది.

## మానసిక ఒత్తిడి నీ తగ్గించేది చాక్లెట్ రచయిత యండమూరి వీరేంద్రనాథ్

హైదరాబాద్ జనవరి 21,

మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా చాక్లెట్లను తయారు చేయడం అభినందనీయమని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 లోని దసపల్ల హోటల్ లో హెటాఫీ డైమండ్ క్యాండి నీ ఆయన ప్రముఖ వైద్యురాలు పద్మశ్రీ మంజుల అనగాని తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యండమూరి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో ఆరోగ్యాలను పాడుచేసే, చెడగొట్టే ఆహార పదార్థాలు తయారవుతున్నాయని అలాంటివి కాకుండా ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా ఇష్టంగా తినే చాక్లెట్లను ఆరోగ్యాలను పాడు చేసే విధంగా కాకుండా మెరుగుపరిచే విధంగా తయారు చేయడం నిజంగా అభినందనీయం అన్నారు. హెటాఫీ క్యాండీ అధినేత ఎస్. సృజన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా పిలుపు మేరకు ప్రపంచ స్థాయి చాక్లెట్ లను దేశం మొత్తం అందించేందుకు ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. కాన్ఫెక్షనరీ రంగంలో స్వదేశీ ఉత్పాదనగా ఇప్పటికే హెటాఫీ క్యాండీ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ క్యాండీ పై క్లినికల్ ట్రయల్స్ జరిగి యూఎస్ఏ నుంచి ఎఫ్డియే అప్రూవల్ కూడా పొందిందని తెలిపారు.

ప్రతిరోజు ఓ క్యాండీ తినే వాళ్ళకి గ్యాస్ట్రిక్, బ్లోటింగ్ వంటి సమస్యలు తొలగిపోతాయని అన్నారు.

## పదవ తరగతి విద్యార్థనిపై లైంగిక దాడి

రాయచోటి జనవరి 21,

అన్నమయ్య జిల్లా రాయచోటిలో దారుణం జరిగింది. పదో తరగతి చదువుతున్న బాలిక పై ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్ లైంగిక దాడి చేసాడు. దాంతో సదరు విద్యార్థిని గర్భం దాల్చింది. ఏడవ నెలలో ఓ ప్రవేటు ఆస్పత్రి లోని ఓ నర్సు సాయంతో అబార్షన్ చేయించాడు విజయ్ కుమార్. బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు విజయ్ కుమార్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

## రెవెన్యూ భవన్లో పేకాట పాపారావు..?

అనంతపురం జనవరి 21,

జిల్లా కలెక్టరేట్ ఆన్లైన్లో పేకాట ఆడిన రెవెన్యూ అధికారి కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి మలోల హాజరయ్యారు.ఒక వైపు సమావేశం జరుగుతుండగా మరోవైపు మలోల ఆన్లైన్లో పేకాట ఆడారు. పలు సంఘాల నేతలు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినా పట్టనట్లు వ్యవహరించారు. ఆయన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## స్టీల్ ప్లాంట్ కు కేంద్ర సహాయం

విశాఖపట్నం

విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర సహాయం చేసిందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నా రు. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ... రాష్ట్ర అభివృద్ధి స్టీల్ ప్లాంట్ తో సాధ్యం అవుతుందని, గత వైసిపి పాలన లో కేవలం భూ దోపిడీ కోసం మాత్రమే స్టీల్ ప్లాంట్ వ్యవహారం నడిపారని అన్నారు. 99 శాతం భోగాపురం ఎయిర్ పోర్ట్ ఎర్త్ పనులు పూర్తి అయ్యాయని,బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు కు అడుగులు పడ్డాయని, ఐదేళ్ల క్రితం జగన్ ప్రభుత్వం విశాఖలో భూములు కాజేశారని, దసపల్లా, వాల్తేరు క్లబ్ భూములు కూడా దోచుకునేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ లో పునరుత్తేజం తెచ్చింది చంద్రబాబు అని పల్లా శ్రీనివాసరావు చెప్పారు.కేంద్రాన్ని ఒప్పించి నిదులు రాబట్టారని,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పుడు 11400 కొట్లు ఇచ్చి కాపాడింది చంద్రబాబు అని అన్నారు.

## కార్మిక నేతలపై మండిపడ్డ బీజేపీ ఎమ్మెల్యే

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటున్నారని, శాశ్వత పరిష్కారంలో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం పెద్ద మొత్తంలో ఆర్థిక ప్యాకేజీని ఇచ్చిందని అన్నారు. ఇదేక్రమంలో స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అర్థం లేకుండా కొందరు యూనియన్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్మికులు అవివేకంగా వ్యవహరిస్తున్నారు. కార్మికుల వలనే ప్యాకేజీ వచ్చిందని మాట్లాడటం సరికాదని అన్నారు.

## రియల్ ఎస్టేట్ బ్రోకర్స్ పై చేయి చేసుకున్న ఎంపీ ఈటెల... దాడికి పాల్పడిన ఎంపీ అనుచరగణం

మేడ్చల్ జనవరి 21మేడ్చల్ మల్కాజగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలా నగర్ లో... రియల్ ఎస్టేట్ బ్రోకర్లు పేదలను ఇబ్బంది పెడుతున్నారనే ఫిర్యాదులపై... ఆ ప్రాంతానికి వెళ్ళిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్... ఆగ్రహం వ్యక్తం చేస్తూ.... ఓ వ్యక్తిపై చేయి చేసుకోవడం, వెనువెంటనే.... ఎంపీ అనుచరగణం, సదరు వ్యక్తులపై మూకుమ్మడి దాడికి తెగబడటం... సంచలనంగా మారింది...

## సిరిసిల్ల నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ జనవరి 21,

సిరిసిల్ల నేతన్నలకు ఇందిరా మహిళా శక్తి చీరల కోసం 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 500 కోట్ల బకాయిలు విడుదల. మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖసిరిసిల్ల చేనేత కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్ద ఎత్తున పని కల్పించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు అందించే ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అందరికీ ఒకే రంగు గల ఒక్కొకరికి ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 30 వ తేది లోపు ఈ చీరలు సిద్ధం కానున్నాయని ఆకాంక్షించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల కి 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్స్ ఆర్డర్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పటికే పెండింగ్ లో



ఉన్న వివిధ శాఖలకు సంబంధించి 500 కోట్ల బకాయిలు విడుదల చేశామని తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను విస్మరించిందని బకాయిలు కూడా చెల్లించకుండా చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు.

## భావితరాలకు ఉపయోగపడే విధంగా మంథని అభివృద్ధి శ్రీధర్ బాబు తోనే సాధ్యం

### –ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



భావితరాలకు ఉపయోగపడే విధంగా మంథని నియోజకవర్గంలో అభివృద్ధి అనేది రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తోనే సాధ్యమవుతుందని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. మంగళవారం మంథని పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో మంథని,కాళేశ్వరం బస్టాండ్ల విస్తరణ కొరకు 4 కోట్ల 90లక్షల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుదుదుల వెంకన్న, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ లు మాట్లాడుతూ రానున్న రోజులలో జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మంథని బస్టాండ్ ని 95 లక్షల రూపాయలతో అత్యధిక హంగులతో విస్తరణ చేయడానికి,కాళేశ్వరం బస్టాండ్ ని ఆధునిక హంగులతో 3.95కోట్ల రూపాయలతో నిర్మించడానికి మంత్రి శ్రీధర్ బాబు ఆర్టీసీ బోర్డు యాజమాన్యంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందని వారికి మంథని ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.దూర ప్రాంతాల నుండి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు ఎక్కువ మొత్తంలో వెళుతుండడంతో అలాగే రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని పెద్ద మొత్తంలో అభివృద్ధి అనేది చేయడం జరుగుతుందని తెలిపారు.

మా నాయకులు సింగపూర్, దావూస్ పర్యటనలో ఉన్నా కూడా మంథని ప్రాంతానికి మంచి రవాణా సౌకర్యం కల్పించాలని ఉద్దేశం తోటి నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్క పనిని ఏ సమయంలో ఏం చేయాలో మంత్రి శ్రీధర్ బాబు కు తెలుసునని అన్నారు. కొద్ది రోజులలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా వంటి మరి కొన్ని పథకాలను ప్రజలకు అందుతాయని, ప్రజలు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకూడదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలొ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వికె రవి, నక్క నాగేంద్ర, చోప్పకట్ల హనుమంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల కమల్,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మంథని సురేష్ ,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదానందం,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు అర్ల నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు దొరగొర్ల శ్రీనివాస్,సేమంతుల ఓదెలు, ఎరుకల మధు, సీనియర్ నాయకులు పెరవెన లింగయ్య, అజీమ్ ఖాన్, లైసెట్టి రాజు,నరెడ్ల కిరణ్,కొయ్యల మొండి, దేవేందర్,రోడ్డ రాజేశ్వర్,కొంతం శ్రీను,గుండా రాజు, కావటి సమ్మయ్య,తీగల సమ్మయ్య, ఎండి అంకుష్, రామకృష్ణ, అలీమ్ ఖాన్, ఐసన్,పొనగంటి రమేష్,అక్కపక సది, నితీష్,ఎరుకల రమేష్ బాబు,సురేష్,చంద్రు విజయ్,ఎరుకల నిరంజన్,రాజు,కొరవెన కుమార్, పొరాండ్ల రంజిత్,బూడిద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ ఉష్ణోగ్రతల అదుపునకు క్లీన్ ఎనర్జీ ఒక్కటే పరిష్కారం!

### భారత గ్రీన్ హైడ్రోజన్ రంగంలో 8లక్షల కోట్ల పెట్టుబడులు

**2030నాటికి 18 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ లక్ష్యంగా ఎపి అడుగులు**

**ఎపిలో ప్రపంచంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు సిద్ధం**

**వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్**

దావోస్:ా జనవరి 21

ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న కర్బన ఉద్గారాలను తగ్గించి, వాతావరణంలో ఉష్ణోగ్రతలను అదుపు చేయడానికి క్లీన్ ఎనర్జీ ఒక్కటే ఏకైక పరిష్కార మార్గమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ బెల్వెడేర్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా "పర్యావరణ పరిరక్షణ ? వాతావరణ ఉద్యమ భవిష్యత్" అనే అంశంపై స్వనీతి ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వనీతి ఇనిషియేటివ్ సిఇఓ రిత్వికా భట్టాచార్య వ్యాఖ్యాతగా వ్యవహరించగా, జోర్డాన్ క్వీన్ డాక్టర్ రానియా అల్ అబ్దుల్లా, పోర్చుగల్ మాజీ ప్రధాని జోస్ మాన్యుల్ బరాసో, యునెస్కాప్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ మార్గా గ్యుయల్ సోలెర్, సెడ్ ఫండ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వికాస్ మెహతా, ఇండోనేషియా జాతీయాభివృద్ధి మంత్రి రచ్మట్ పంబుడి, ఇండికా ఎనర్జీ ప్రెసిడెంట్ డైరక్టర్ అర్సాద్ రజీద్, రెన్యు పవర్ జింక్ సిఇఓ వైశాలి నిగమ్ సిన్హా పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2023 ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నమోదైంది. అ ఏడాది పూర్వ పారిశ్రామిక సగటు కంటే 1.45లీఅ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గ్రీన్ హౌస్ వాయు సాంద్రతలు 2022లో గరిష్టస్థాయికి చేరాయి, ఆ తర్వాత కూడా అది కొనసాగుతూనే ఉంది. గత 65సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా సముద్రపు వేడి గరిష్టస్థాయికి చేరింది. 2022-23లో గ్లేసియర్ నష్టం రికార్డుస్థాయికి చేరింది. కేవలం స్విట్జర్లాండ్ లోనే రెండేళ్లలో హిమానీనద పరిమాణం 10% కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా పరివర్తన కోసం 2030నాటికి పునరుత్పాదక శక్తి, వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి 4ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరమవుతాయి. 2050నాటికి క్లీన్ హైడ్రోజన్ డిమాండ్ 125 - 585 ఎంటిపిఏ నడుమ ఉంటుంది.

## అనకాపల్లి జిల్లాలో 23 వేల కేజిల గోమాంసం పట్టివేత

అనకాపల్లి జనవరి 21,

రూరల్ ప్రాంతం పాయకరావుపేటలోనక్కపల్లి మండలం వేంపాడు టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఉదయం పోలీసులు తనిఖీలు చేసారు. కోల్ కతా నుండి చెన్నై వెళుతున్న కంటైనర్ లారీ లో 23 వేల కేజిల గోమాంసం లభ్యమైనట్లు పోలీసులు తెలియజేసారు. కంటైనర్ ను కూడా స్వాదీనం చేసుకున్నారు. డ్రైవర్ ని అదుపు లోనికి తీసుకున్నారు. నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సై సన్నిబాబు

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు.

## మైనర్ విద్యార్ధిని ఆత్మహత్య

హైదరాబాద్ జనవరి 21,

జమై ఉస్మానియా యూనివర్సిటీ రైల్వే పట్టాల మీద మైనర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఘటనలో మైనర్ బాలిక భార్గవి తల, మొండం వేరు అయ్యాయి. ఓయూ ఆంధ్రమహిళా సభ కాలేజీ లో ఇంటర్ సీఈసీ చదవుతుంది భార్గవి. సిద్దిపేట జిల్లాకి చెందిన భార్గవి ,హాస్టల్ లో ఉండి చదువుకుంటుంది. ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు

## క్రీడల్లో ప్రాంత, కుల, మత భేదాభిప్రాయాలు ఉండవు

హైదరాబాద్ా జనవరి 21,

హైదరాబాద్ అంబర్పేట్ మెట్రో వాటర్ వర్క్స్ సివరాజ్ బోర్డు గ్రౌండ్లో నిర్వహిస్తున్న

18వ రాజీవ్ గాంధీ స్మారక ఆల్ ఇండియా అండర్ 19 టి-20 డే అండ్ నైట్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలకు న టిపిసిసి ఇన్ఛార్జ్ దీపాదాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజ్యసభ మాజీ సభ్యుడు వి హనుమంతరావు హజరయ్యారు.

దీపదాస్ మున్షీ మాట్లాడుతూ క్రీడల్లో ప్రాంత, కుల, మత భేదాభిప్రాయాలు ఉండవు. తమ ప్రతిభ పాట వాళ్ళు పెంపొందించుకోండి. క్రీడలు స్నేహ, సౌభ్రా తృత్వాలు పెచ్చుతాయి. దేశంలో మొట్టమొదటిసారిగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు రేవంత్ రెడ్డి కృషి ప్రశంసనీయమని అన్నారు.

## ప్రజా పాలన లొ ప్రతీ పేదవాడికి న్యాయం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి..

ఇబ్రహీంపట్నంా జనవరి 21,

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి హజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ .ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తాము. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని అన్నారు.

గత పదేళ్లుగా తెలంగాణ రాష్టాన్ని బీఆర్ఎస్ అప్పులపాలు చేసిందన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు తప్పకుండ అమలు చేస్తామన్నారు. రుణమాపీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. రైతులు ఎవ్వరు కూడా ఆదర్య పడొద్దని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్నా వారికీ మొదటి ప్రాధాన్య ఇస్తామని అన్నారు.

## విశాఖ నగర బీజేపీ అధ్యక్షుడిగా పరశురామరాజు

విశాఖపట్నంా జనవరి 21,

విశాఖ బీజేపీ నగర అధ్యక్షునిగా పరశురామరాజు ఎన్నిక యారు.పార్టీలో క్రియాశీలక పాత్రను పోషిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశా ల మేరకూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న పరశురామ రాజు ఎన్నిక పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విశాఖ బిజెపి కార్యాలయంలో పదవీ బాధ్యతల స్వీకరన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజక వర్గ శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు పాల్గోన్నారు.ప్రతి మూడేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి నూతన అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.భాద్యతల స్వీకరణ అనంతరం పరశురామరాజు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తె

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించేది బిజెపి మాత్రమే

హైద్రాబాద్ జనవరి 21.డాక్టర్బి ఆర్ అంబేద్కర్ను.. రాజ్యాంగని గౌరవించేది బిజెపి మాత్రమే ననిబిజెపి ఎస్సి మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంవిధన్ గౌరవ అభియాన్ కార్యక్రమ గోల్గొండ జిల్లా కార్యశాల జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై భవిస్తత్ కార్యక్రమాలను వివరించారు.ఈ నెల 21 నుండి 23 వరకు దళిత బస్తీలలో డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఆలోచనను బిజెపి గౌరవిస్తున్న తీరు.. అదే విధంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలి.జనవరి 24.25 తేదీలలో హాస్టల్ సందర్శించాలి.26 న ప్రతి పోలింగ్ భూత్ లో జెండా ఎగురవేయాలి.. రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయిన్చాలి.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పందు యాదవ్..కార్పొరేట్ డాక్టర్ సురేఖ.. ప్రధాన కార్యదర్శి సింగ్ .పార్లమెంట్ కన్వీనర్ పాల్గొన్నారు

==========================

## మానవ, బాలల హక్కుల చట్టాలపై అవగాహన

మైలవరం, జనవరి 21,

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఎస్. లిల్లిమ్మ ఆధ్వర్యంలో మానవ హక్కులు, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కులు, అదేవిధంగా బాలల హక్కులపై ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో మానవులకు ఉన్న చట్టపరమైన హక్కులు ఏమిటి? అదేవిధంగా బాలలకు ఉన్న చట్టపరమైన హక్కులు ఏమిటి? అనే అంశంపై లిల్లిమ్మ విద్యార్థిని విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు- కమిషనర్

బేతంచర్ల : జనవరి 21,

పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో సమావేశంలో ప్లాస్టిక్ కవర్ల ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్,అన్నారు.మంగళవారం

మున్సిపల్ కార్యాలయంలో కిరాణం షాప్ యజమానులు ఫ్యాన్సీ స్టోర్ యజమానులతో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధానికి సహకరించాలని కోరారు.కవర్ల వినియోగం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నరని,రోడ్లపై పడిన ప్లాస్టిక్ కవర్లు తిని ఆవులు మరణిస్తున్నాయని అన్నారు.కావున ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని చెప్పడం తప్ప ప్లాస్టిక్ కవర్ల అమ్మే వారి పైన నగర పంచాయితీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఆడుకుంటున్న రెండేళ్ల చిన్నారిపై పిచ్చికుక్క దాడి

నిర్మల్ జనవరి 21,

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవారపేట కాలనీలో ఇంటి వద్ద ఆడుకుంటున్న అల్ఫిషా అనే రెండేళ్ల బాలికపై పిచ్చికుక్క దాడి చేసింది. ఘటనలో బాలిక తల, చెవులు, ముక్కు దగ్గర గాయాలు కావడంతో నిర్మల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పట్నంలో కుక్కల బెడద అరికట్టాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు

## జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు

ఖమ్మం జనవరి 21,

ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు కొనసాగుతున్నాయి. 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ నెల 24 వరకు ఇవి కొనసాగనున్నాయి. గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

## కదిరి నరసింహస్వామిని దర్శించుకున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు

కదిరి జనవరి 21,

కదిరి పట్టణంలో వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామిని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాతు హుస్సేన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతు హుస్సేన్ కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి, జనవరి 21,

నగరపాలక సంస్థ పరిధిలోని ఎస్.టి.వి.నగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మంగళవారం ఉదయం ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు కార్పొరేటర్ అంజనేయులు తో కలసి పరిశీలించారు. ప్రధాన దారులతో పాటు, సందుల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించగా మురుగు కాలువలు పొడై , చెత్త నిల్వ ఉండడంతో సంబంధిత అధికారులను మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన వీధులే కాకుండా చిన్నచిన్న వీధుల్లో కూడా మురుగునీటి కాలువలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. మురుగునీటి కాలువలు, రోడ్లు మరమ్మత్తులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, దుకాణదారులు పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మీ ఇంటి వద్దకు వచ్చే తమ సిబ్బందికి చెత్త ఇచ్చి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలి

## నేరాల నియంత్రనకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### బుగ్గారం ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి

జగిత్యాల, జనవరి 21,

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలని, హెల్మెట్ తప్పనిసరి ధరించి ప్రాణాలు రక్షించుకోవచ్చని బుగ్గారం సబ్ ఇన్స్పెక్టర్ మాడ శ్రీధర్ రెడ్డి అన్నారు.త్రిబుల్ రైడ్, మద్యం తాగి, సెల్ఫోన్ మాట్లాడుతూడ్రైవింగ్ చేయకూడదని సూచించారు.రోడ్డు భద్రతా మాసం సందర్భంగా మంగళవారం ఎస్సై శ్రీధర్ రెడ్డి బుగ్గారం మండలంలోని చందయ్యాపల్లెలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరాలు నియంత్రించవచ్చని తెలిపారు.

గ్రామాల్లో దొంగతనాలు, మరే ఇతర నేరాలు జరిగిన సీసీ కెమెరాల ఏర్పాటుతో వాటిలో నిక్షిప్తమైన ఆధారాలతో వ్యక్తులను గుర్తించి పట్టుకోవచ్చని ఎస్సై తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పేరెంట్స్ కు సూచించారు.మైనర్లు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగినట్లయితే పేరెంట్స్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలనీ ఎస్సై శ్రీధర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, రాచర్ల మల్లయ్య,మ్యాకల భీమేష్, బియ్యాల మల్లయ్య, లక్ష్మారెడ్డి,వెంకటేష్,కొండ్ర లక్ష్మణ్,కొమురయ్య,చల్ల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# గౌరిపెద్ది పాండిత్యం యువతకు స్ఫూర్తిదాయకం

## ప్రముఖ శతవధాని భరత్ శర్మ

### అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా గౌరి పెద్ది రామసుబ్బశర్మ 34వ వర్ధంతి

తిరుపతి జనవరి 21,

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అమూల్యమైన సేవలందించిన గౌరి పెద్ది రామసుబ్బశర్మ వంటి మహానుభావుల జీవితాలను, వారు చేసిన కృషి, వారి జీవనం యువతకు స్ఫూర్తిదాయకమని ప్రముఖ శతవధాని భరత్ శర్మ చెప్పారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో మంగళవారం గౌరి పెద్ది రామసుబ్బశర్మ 34వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా తిరుపతికి చెందిన భరత్ శర్మ " సాహితీ శిఖరం – శ్రీ గౌరిపెద్ది " అనే అంశంపై ఉపన్యసిస్తూ, రత్నంను గుర్తించాలంటే రత్నంను పరీక్షించడం తెలిసిన వాడై ఉండాలన్నారు. అదేవిధంగా శ్రీవారికి పరమ భక్తుడైన అన్నమాచార్యులవారు గానం చేసిన పద కవితలను విశ్లేషించి, శ్రీవారి భక్తుడైన గౌరిపెద్ది రామసుబ్బశర్మ పరిష్కరించారన్నారు. అన్నమాచార్యులవారు గానం చేసిన సంకీర్తనలను గౌరిపెద్ది వారు స్పష్టంగా తెలియజేశారని వివరించారు.

తిరుపతికి చెందిన ప్రముఖ శతవధాని ఆముదాల మురళి మాట్లాడుతూ, " శ్రీ గౌరిపెద్ది – అన్నమయ్య కీర్తనల పరిష్కరణ " అనే అంశంపై మాట్లాడుతూ, అద్భుతమైన సాహితీ సృజన చేసిన ప్రముఖులలో గౌరి పెద్ది ఒకరని అన్నారు. తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలు 27 సంపుటాలు పరిష్కరించడంలో గౌరి పెద్ది వారు విశేష కృషి చేశారన్నారు. భారత, భాగవత, పురాణ ఇతిహాసాలను అపార సాహిత్యంతో అందించిన సంకీర్తనలను గౌరిపెద్ది రామసుబ్బశర్మ మనకు అందించారని వివరించారు.అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాల రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరి పెద్ది వెంకట భగవాన్, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల, ఇతర అధికారులు, పురప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలకు అనుగుణంగా తెలంగాణ శాసనసభ

పాట్నా జనవరి 21,

పాట్నాలో జరుగుతున్న 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ (ఎఐపిఒ) లో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మరియు లెజిస్లేచర్ సెక్రెటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు పాల్గొన్నారు

సభలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రాజ్యాంగ ఆవిర్భావం జరిగి 75 వసంతాలు అయిన సందర్భంగా రాజ్యాంగ విలువల బలోపేతానికి పార్లమెంట్, శాసనసభల తోడ్పాటు అంశంపై మాట్లాడారు.

భారత రాజ్యాంగాన్ని అనుసరించి పార్లమెంట్ రూపొందించిన చట్టాలు దేశంలో ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడుతున్నాయి. తద్వారా దేశ ప్రజల హక్కులు రక్షించబడుతున్నాయి. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం, వస్తు సేవల పన్ను లతో పాటుగా విద్య, వైద్యం, సామాజిక న్యాయం వంటి అంశాలలో పార్లమెంట్ రూపొందించిన చట్టాలు ఈ దేశ పౌరులకు ఉపయోగపడుతున్నాయి.

ప్రజాస్వామ్యం, సమన్యాయం, సమానత్వం లు ప్రాధమిక అంశాలుగా రూపొందించిన భారతదేశ రాజ్యాంగం గత డెబ్బై అయిదు సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు మార్గదర్శనం చేస్తున్నదని అన్నారు.

భారత రాజ్యాంగ విలువలకు, మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ శాసనసభ పనిచేస్తుంది. తెలంగాణ ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనలో, వాటిని చట్టాలుగా ఆమోదించడంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఒక మోడల్ గా ఉన్నది.

మెజారిటీ ప్రజలకు సంబంధించిన వ్యవసాయం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, సామాజిక పథకాలు, మౌలిక వసతుల కల్పన వంటి కీలక అంశాలకు తెలంగాణ శాసనసభ ప్రాముఖ్యత ఇచ్చిందని అన్నారు.

ముఖ్యంగా రైతుల భూ వివరాలకు ఉపయోగపడే భూ భారతి చట్టం, యువతకు సంబంధించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి చట్టాల రూపకల్పన ద్వారా తెలంగాణ శాసనసభ మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నదని సగర్వంగా చెప్పగలను.రాష్ట్ర జనాభాలో మెజారిటీగా ఉన్న రైతుల ప్రయోజనం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తుంది. రైతు భరోసా పెంపు, రైతు బీమా అమలు ద్వారా రైతాంగానికి అండగా ఉన్నది. ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ప్రభుత్వం మెస్ చార్జీలను భారీగా పెంచింది. విద్యార్థులకు అందుతున్న సేవలను పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు తరుచుగా గురుకుల పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు. మహిళలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుంది. ప్రభుత్వ బస్సులలో చిరు ఉద్యోగ, వ్యాపారాలు చేసే మహిళలు మరియు విద్యార్థినులకు ఉచిత ప్రయాణంతో ఆర్థిక భారం తగ్గింది. రూ. 500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తో మహిళలకు గృహ నిర్వాహణ సులభమైంది. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకుంటూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే చట్టాల రూపకల్పనకు కృషి చేస్తున్న తెలంగాణ శాసనసభ్యులను అభినందిస్తున్నాను.

మనమందరం రాజ్యాంగ విలువలను పాటిస్తూ ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నానని అన్నారు.

## మొర్జంపాడు లో లక్ష్మీ నరసింహ స్వామి తిరునాలు

### ఫిబ్రవరి 6, 7 తేదీలలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు

మాచవరం, జనవరి 21,

మాచవరం మండలం మొర్జంపాడు శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఫిబ్రవరి 7వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి హంసా వత్ రామా నాయక్ స్వామి తెలిపారు. ఫిబ్రవరి6 న స్వామి వారి సేవ కార్యక్రమం జరుగుతుందన్నారు. కళ్యాణ వేడుకలు సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు, మరియు పలు సాంఘిక నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పలు రకాల ఆటల పోటీలు నిర్వహించనున్నారు.

## మంత్రి సుభాష్ కు మాజీ ఎంపీ హర్షకుమార్ స్ట్రాంగ్ వార్నింగ్

అమలాపురం జనవరి 21,

కోనసీమ జిల్లా అమలాపురం లో మంత్రి సుభాష్ కువార్నింగ్ అంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. నీపేరు చెప్పుకుని దందాలు, రౌడీయిజాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మళ్ళీ నీ పేరు మీద ఇలాంటివి జరిగితే మంచిది కాదు వార్నింగ్ అనుకో ఏమైనా అనుకో అని అన్నారు. నువ్వు చిన్న వయసులోనే రాజకీయాల్లో చాలా పెద్ద స్థానానికి వెళ్లవు అది కాపాడుకో. సుభాష్ అనుచరులమంటూ కొందరు యువకులు ఆదివారం రాత్రి వ్యక్తి పై దాడి చేసారు. యువకులు దాడిలో గాయపడి యువకుడిని అమలాపురం ఆసుపత్రిలో అయన పరామర్శించారు

## జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం మా పార్టీకి గర్వ కరణం

### బిజెపి ప్రధాన కార్యదర్శి రామచంద్ర

కౌతాళం జనవరి 21,

అక్కంతోట రామకృష్ణకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం మా పార్టీకే గర్వకారణం అని మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రం ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన వ్యక్తి అక్కంతోట రామకృష్ణకు కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్ష పదవిని ఇవ్వడం శుభ సూచికం అని ఈ పదవికి చాలా మంది పోటీని ఎదుర్కొని పదవిని స్వీకరించిన రామకృష్ణ సేవలు గుర్తించి

బిజెపి పార్టీలో జిల్లా నాయకులు గౌరవనీయులైన హైకోర్టు న్యాయవాది పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు అభినందనలతో కార్యకర్తలు ఆనంద ఉత్సవాలతో సంబరాలు చేసుకున్నారు.

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై చేయి చేసుకున్న ఎంపి ఈటల

హైదరాబాద్ జనవరి 21

: మేడ్చల్ జిల్లా పోచారంలోని ఏకశిలనగర్ లో రియల్ ఎస్టేట్ బ్రోకర్లపై బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై ఈటల చేయి చేసుకున్నారు. పేదల భూములు కబ్జా చేయడంతో బ్రోకర్ పై దాడి చేశారు. బాధితులు, స్థానికులు కూడా బ్రోకర్ ను చితకబాదారు. ఏకశిలనగర్లో రియల్ వ్యాపారులు తమ భూములను అక్రమంగా కబ్జా చేస్తున్నారని బాధితులు ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈటల రాజేందర్ ఏకశిలనగర్ వెళ్లి రియల్టర్లను మందలించారు. ఆగ్రహంతో రియల్టర్లపై ఈటల చేయి చేసుకున్నారు. పేదల భూములు కబ్జా చేస్తే తాటా తీస్తానని హెచ్చరించారు. పేదల భూమలను రియల్ వ్యాపారులు దౌర్జన్యంగా హస్తగతం చేసుకుంటున్నారని, ఇది నేరమని, రియల్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 1985లో నారపల్లి, కొర్రెముల ప్రాంతాలలో పేదల కష్టపడి భూములు కొనుగులు చేశారని, ఆ భూములను రియల్ వ్యాపారులు కబ్జా చేశారని దుయ్యబట్టారు. పేదలకు బిజెపి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.

# ఆంధ్ర రాష్ట్రానికే మణిహారం విశాఖ ఉక్కు

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనవరి 21:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాయచోటి లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రకే కాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం లాంటిదన్నారు. వేలాదిమంది తెలుగు వారు కలిసి వీరోచిత పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దీపింప చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తోందన్నారు.నాష్టై ఉన్న కేసులు నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని గతంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్లే వారిని ఆరోపించారు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తి నాకు వెళ్లి వస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తినా పర్యటన వెళ్లి వచ్చిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెబుతూనే ఉంది. నేడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడేందుకు రూ.11.440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందన్నారు.విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి కి సామర్థ్యం ఉన్న విశాఖ స్టీల్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు ఈ సంక్షేమం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లయినా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ



చెల్లింపులకు రూ. 500 కోట్లు, ముడి సరుకుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ. 1.150 కోట్లు చొప్పున మొత్తం రూ.1.650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 21:నిర్మల్ జిల్లా మంగళవారం నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు, గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు.

ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు.

వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్నా కళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్లు రాజు, సంతోష్, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి21:అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు. ఈ సభా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలకు సంబంధించిన ముసాయిదాను కలెక్టర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి చదివి వినిపించారు. ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా ను గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత అర్హుల జాబితా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించిన తదుపరి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందుతుందన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయు భరోసా ప్రభుత్వం అందిస్తుందన్నారు.

నాలుగు ప్రభుత్వ పథకాల కోసం ముసాయిదాలో పేర్లు లేనట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరంకొనసాగుతుంద న్నారు.

ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సిబ్బంది సహాయ పడాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎల్పీవో గంగ భవాని, ఇంచార్జ్ ఎంపిడీవో కరుణాకర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రహీం పాషా,ఏపీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ: జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, భారతశక్తి( జనవరి 21 ).జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన బి.సి., ఎస్.సి., ఎస్.టి., ఈ.బి.సి. అభ్యర్థులకు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం నాయక్, బి.సి. స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి.ప్రవీణ్కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి 4 నెలల ఉచిత శిక్షణ ప్రారంభించడం జరుగుతుందని, అభ్యర్థులకు బుక్ ఫండ్, ప్రతి నెల స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్లైన్లో %www.tgbcstudycircle.cgg.gov.in% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన అభ్యర్థులకు ఫిబ్రవరి 12 నుండి 14వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పాలకవర్గం లేని మందమరి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగేలా చూడాలి.

## -1/70 ఏజెన్సీ హద్దులు నిర్ణయించాలి.

## -మందమరి మున్సిపాలిటీ ఎన్నికల సాధన సమితి

మందమర్రి టౌన్,జనవరి 21 (భారతశక్తి): మందమర్రి మున్సిపాలిటీ ఎన్నికల సాధన సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ పాలకవర్గం లేక మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధిలో వెనకబడి ఉందని, వెంటనే మందమరి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగేలా చూడాలని, మున్సిపాల్టీ పై ఉన్న కేసును పరిష్కరించి1/70 ఏజెన్సీ హద్దులు, పరిమితులు అధికారులు నిర్ణయించాలని వారు తెలిపారు.

ఈ సమస్యను అధికారులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వల దృష్టికి తీసుకెళ్లి ఇట్టి సమస్యను త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని వారు అన్నారు. లేనియెడల మున్సిపల్ ఎలక్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో



పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# నిరుద్యోగులకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న

## రాయికల్ పట్టభద్రులతో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి





కరీంనగర్, జనవరి 21(భారత శక్తి): నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకే తాను పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా రాయికల్ మండలంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఒక మంచి ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు. నిరుద్యోగులకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో ఉంటానని, ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చేదోడు, వాదోడుగా ఉంటూ వారికి ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డుల మంజూరుకి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత వచ్చే వేతనాన్ని ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి నిరుపేద ఉపాధ్యాయులకు, నిరుద్యోగ పట్టబద్రుల సంక్షేమానికి వెచ్చిస్తానని చెప్పారు. విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చిన తాను రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడి సృష్టిస్తానని వెల్లడించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఆంజనేయ స్వామికి ఘనంగా పంచామృత అభిషేకములు

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) జనవరి 21:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో ధనుర్మాసం సందర్భంగా క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి కి మంగళవారం పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం భక్తుల నడుమ ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత, వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు ల ఘనంగా నిర్వహించారు



ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# సర్వే పారదర్శకంగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జనవరి 21(భారత శక్తి):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వేను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, అలాగే గోపాల్ రావు పేట గ్రామ శివారులో జరిగిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేసి మాట్లాడారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వేలో వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరాలనే నమోదు చేయాలనీ, నిర్మాణాలు ఉన్న స్థలాలు, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు. ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చొప్పదండి ఏడిఏ ప్రియదర్శిని, తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏవో త్రివేదిక తదితరులు ఉన్నారు.

# గతంలో నన్ను ఏ కార్యక్రమానికి పిలవలేదు

## -కొట్లాడుకునే జమానా పోయింది

## -సింగిల్ విండో భవనం ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి వ్యాఖ్యలు





కరీంనగర్, జనవరి 21(భారత శక్తి):గత కొన్నేళ్లుగా తనను ఏ ప్రభుత్వ గానీ, మారేయితర కార్యక్రమానికి ఎవరు పిలవలేదని, ప్రస్తుతం పిలుస్తున్నారని వారితో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వారితో గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఏదిఏమైనా రాజకీయ పక్షాలు, వారి వ్యక్తిగత రాజకీయాలను పక్కనపెట్టి కొట్లాడుకోకుండా అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని పిలునిచ్చారు.

రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సహకరలందిస్తోందని చెప్పారు. మంగళవారం బెజ్జెంకి మండల కేంద్రంలో 3కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన పంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ భావనలను మానకొండూర్ ఎమ్మెల్యే కె. సత్యనారాయణ, సొసైటి చైర్మన్లతో కలిసి కేంద్ర మంత్రి సంజయ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూరాష్ట్రంలో మాజీ సర్పంచులంతా పెండింగ్ బిల్లులు రాక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే బిల్లులను చెల్లించి వేలాది మంది సర్పంచులను ఆదుకోవాలని కోరారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీలకు అతీతంగా అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పనిచేయాలన్నారు. తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు ఏటా రూ.6 వేల చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నమని, 30 వేల కోట్ల రూపాయల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించిన ఘనత మోడిదేనన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చాలా తెలివైనోడు(నవ్వుతూ). గతంలో గన్నేరు వరం బేగంపేట రోడ్డు నిర్మించాలని నా వెంట పడ్డారు. అది మంజూరు కాగానే ఇప్పుడు గన్నేరువరంపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. తప్పకుండా ఆ దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కవ్వంపల్లి సత్యనారాయణకైనా, గెలిచిన బీఆర్ఎస్ నేతలకైనా ఓట్లేసింది ప్రజలే, కాబట్టి అందరం కలిసి ప్రజల కోసమే పనిచేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నది నా ఉద్దేశం. మేమైతే ఎలాంటి బేషజాలు లేకుండా పనిచేస్తాం.

ఎక్కడైనా సర్వసభ్య సమావేశం పెడితే కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అది సరికాదు. మన దగ్గర ఇకపై అలాంటి పరిస్థితి రావొద్దు. కలిసి కట్టుగా పనిచేసి ప్రజల కోసం పనిచేద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ప్రజా సమస్యలను పరిష్కరిద్దాం. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తేలికగా రుణాలు పొందే వెసులు బాటు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారయణ, తన్నీరు శరత్ రావు, మాజీ మార్క్ పెడ్ ఛైర్మన్ దేవిసెట్టి శ్రీనివాస్ రావు.మాజీ ఎమ్మెల్సీ బానుప్రసాద్ రావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి:జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



భారత శక్తి, మంచిర్యాల జిల్లా ప్రతినిధి ( జనవరి 21).ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం కృష్ణకాలనీకి చెందిన దొంతుల మొండయ్య తాను రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణం 3వ జోన్ పాలచెట్టు ఏరియాకు చెందిన బొంకూరి మల్లిక తన కుటుంబం 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, రెండు పడకల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన కె. లక్ష్మణ్, ఇతరులు తమ దరఖాస్తులో బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న 24 చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించడం జరిగిందని, ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు తమ దరఖాస్తులో ప్రభుత్వం నూతనంగా మండలాలు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా చంద్రవెల్లి గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన పోలు మౌనిక తనకు నూతన రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీ ప్రజలు తమ గ్రామంలో 5 వేల జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం నూతన మీ-సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం రసూల్పల్లికి చెందిన కుమ్మరి ప్రశాంత్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో తన భూమి, ఇల్లుతో సహా ఉన్నప్పటికీ వ్యవసాయ భూమిగా పరిగణించి తక్కువ నష్టపరిహారం లెక్కించారని, ఇంటి నివాస స్థలంగా పరిగణించి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పల్లంగూడ గ్రామానికి చెందిన అల్లంల స్వామి తమ కుటుంబానికి చెందిన భూమికి సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతుందని, ఇట్టి భూమికి రైతు భరోసా పథకం వర్తింపచేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కన్నాలబస్తీకి చెందిన బైరి కిరణ్ కుమార్ తాను కొనుగోలు చేసిన ఇంటిలో వేరొకరు తమ సామాగ్రిని ఉంచి తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని, ఇట్టి స్థలానికి వారికి పట్టా మంజూరు ప్రక్రియ నిలిపివేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన ఈ. సుమలత తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని, నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీకి చెందిన నాగుల అంజయ్య తాను పంట సాగులో అన్ని ప్రమాణాలను పూర్తిగా పాటించానని, తనకు పంటల మినహాయింపు వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరిగతిన పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ: జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీరు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, భారతశక్తి( జనవరి 21 ).ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్లో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనదలచిన వారు ఈ నెల 23, 24 తేదీలలో హైదరాబాద్లో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో పాల్గొని ఎంపిక కావలసి ఉంటుందని తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్ (పురుషులు, మహిళలు), క్యారమ్ (పురుషులు, మహిళలు), హాకీ (పురుషులు, మహిళలు), పవర్ లిఫ్టింగ్ (పురుషులు, మహిళలు), స్విమ్మింగ్ (పురుషులు, మహిళలు), టేబుల్ టెన్నిస్, వాలీబాల్ (పురుషులు, మహిళలు), వెయిట్ లిఫ్టింగ్ (పురుషులు, మహిళలు), బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ గ్రీకో రోమన్, ఖో-ఖో, యోగ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగులు ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం 2 గం?ల లోపు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9963539234 నంబర్లో సంప్రదించచ్చని, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి

## - చైర్మన్ కు బాధ్యతలు అప్పగించిన అదనపు కలెక్టర్ -లక్ష్మి కిరణ్

## చైర్మన్ ను సన్మానించిన అన్ని వర్గాలు







కరీంనగర్, జనవరి 21(భారత శక్తి): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అన్నారు. అర్బన్ బ్యాంకు సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ నుంచి నూతనంగా చైర్మన్, పాలకవర్గ సభ్యులతో పాటు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ విలాస్ రెడ్డి, సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ ను శాలువతో సన్మానించారు. అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బ్యాంక్ సభ్యుల సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. సభ్యుల సూచన మేరకు బోగస్ సభ్యత్వాలకు సంబంధించిన ఏరువేత కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో కొనసాగిస్తుందని అన్నారు. సహకార అర్బన్ బ్యాంకుకు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ తో పాటు జగిత్యాల బ్రాంచ్ ఉన్నదని, గతంలో తన హాయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గంగాధర్ లో బ్రాంచ్ ను ఏర్పాటు చేశామన్నారు. త్వరలో చొప్పదండి, హుస్నాబాద్ పట్టణాల్లో నూతనంగా బ్రాంచ్ ల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. బ్యాంకు ఉద్యోగుల సహకారంతో అభివృద్ధికి వచ్చే నెలలో డివిడెంట్ ఇచ్చే ఏర్పాటు చేస్తామని హామిచ్చారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు ముక్క భాస్కర్ , బొమ్మరాతి కృష్ణ, సందీప్ , మూల లక్ష్మి, విద్యాసాగర్ లక్ష్మన్, సమీయొద్దిన్,మంగి రవి, నాగుల సతీష్ , మార్క రాజు, బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చెప్పటిన చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డిని వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్, జిల్లా సంఘం నాయకులు దారం జగన్నాథ రెడ్డి, ఐక్య వేదిక మీడియా సెల్ కన్వీనర్ జాలి శ్రీనివాస్ రెడ్డి రెడ్డి, భగత్ నగర్ రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి గూడ అశోక్ రెడ్డి, నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి లు శాలువాలతో సన్మానించారు

# నిలిచిన ఆరోగ్య శ్రీ సేవలు

## - ప్రైవేట్ ఆస్పత్రిల్లో పునః ప్రారంభించాలి

## - కౌంటర్ల వద్ద కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు

## ఇబ్బందుల్లో పేసెంట్లు







కరీంనగర్, జనవరి 21(భారత శక్తి): వైద్యో నారాయణో హరిః ఎంత ఖర్చు అయినా పర్వాలేదు మా (రోగి)పెసెంట్ బతకాలని బాగవంతుడికన్న ఎక్కువ వైద్యుడిని వేడుకోవడం ప్రస్తుతం జరుగుతున్న తంతు...రోగి బంధువుల బలహీనతను ఆసరాగా చేసుకొని ప్రయివేటు ఆసుపత్రుల్లో అందినకాడికి దండుకోవడం పరిపాటిగా మారింది. బడుగు బలహీనర్గాలకు కార్పొరేట్ వైద్యం అందలన్న ఉద్దేశ్యంతో అప్పటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంచి ఆలోచనతో ఆరోగ్య శ్రీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు... అయితే ప్రస్తుతం ఈ సేవలుకరీంనగర్ లోనీ ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపి వేశారని దీంతో చాలామంది రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వాటిని పున ప్రారంభించాలని రోగుల బంధువుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు గత పది రోజులుగా నెట్ వర్క్ ఆసుపత్రులన్నీ డయాలసిస్ లాంటి అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని రకాల సేవలు నిలిపివేసి, అని ఆరోగ్యశ్రీ కౌంటర్లను యజమాన్యాలు మూసివేశయని, దీంతో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే చికిత్స చేస్తారని ఆశతో వెళ్లిన ప్రజలకు నిరాశలు ఎదురవుతున్నాయని విమర్శలు ఉన్నాయి.గత బిఆర్ఎస్ హాయంలో బిల్లులు పెండింగ్లో ఉంచడం వల్ల ఈ దుస్థితి దాపురించిందని ఆసుపత్రి సిబ్బంది అంటున్నారని ప్రజలు అంటున్నారు.పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లిస్తే తప్ప తిరిగి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించలేమంటూ ఆసుపత్రి యజమాన్యాలు తేల్చి చెప్పడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రులకు వెళ్లి తమకు వైద్యం అందించాలంటూ ప్రాధేయపడుతున్నారని ముఖ్యంగా కార్డియాలజీ, న్యూరో,ఆర్థో, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి అత్యవసర సేవలు కావలసిన పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సుదూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వస్తున్న వారికి ఆరోగ్యశ్రీ నిలిపివేసారని అనడంతో నిరాశతో వెనుదిరాగాల్సిన పరిస్థితి నెలకొందని.కరీంనగర్లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, చల్మెడ, ప్రతిమ కళాశాలలో మాత్రమే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక అన్ని రకాల పరీక్షలు మందులు అందుబాటు లేకపోవడంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించి పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుకుంటుకున్నారు.బ్రహ్మనపెల్లి యుగంధర్ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంటనే ఆసుపత్రి యజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం, వైద్య శాఖ వెంటనే చర్చలు జరిపి త్వరగా ఆరోగ్యశ్రీ అమలయేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.డాక్టర్ ఎనమల్ల నరేష్ అధ్యక్షులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కరీంనగర్ ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోవడం బాధాకరమే కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బుల్లులు పెండింగ్ లో ఉన్న కారణంగా సేవలు నిలిచిపోయాయి...వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నాము..

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 21:ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు.ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మత్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు.వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యా%శీ%గురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు.కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాత దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ సోదాలు..

హైదరాబాద్: ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు నివాసం, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు జరుగుతున్నాయి..

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు..

===========================

# ప్రమాదానికి ఎదురెళ్లొద్దు,రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం: ట్రాఫిక్ ఎస్సై సాయిరాం

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 21:రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం అన్నారు. రోడ్డు భద్రత మసోత్సావాల్లో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక శంకర్ విలాస్ సెంటర్లో వాహన చోదకులకు అవగాహన కల్పించారు.నిబంధనల ఉల్లంఘనలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు. గత నెల రోజులుగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న 150పైగా వాహనదారులపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ముందుకెళ్లి యూటర్న్ తీసుకోవాలంటే సమయం వృథా అవుతుందనే ఆలోచన మంచిది కాదని సూచించారు. కొందరు రాంగ్ రూట్ లో వాహనాలకు ఎదురెళ్లి ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారని , ఒక్కరికి ఆదర్శంగా ఉండాలే తప్ప రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో




పోలీసు సిబ్బంది, వాహన చోదుకులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## -అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

## -జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప, జనవరి,21(భారత శక్తి ): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సభా భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.రాజుపాలెం మండలం అరగడ వేముల గ్రామానికి కు చెందిన సి. సరళ అరగడ వేముల జడ్పి హై స్కూల్ నందు ఆయా పోస్ట్ లో రిజాయిన్ చేసుకోవాలని అభ్యర్తించారు. కడప రాజారెడ్డి వీధికి చెందిన కె. పవన్ రామ్ సిద్దవటం మండలంలో తన తండ్రి కె.బాలాజీ సుకుమార్ ఎస్.జి.



టీచర్ గా పనిచేస్తూ తేదీ 13-5-2021 మరణించారని కారుణ్య ఉద్యోగ నియామకం కొరకు ప్రతిపాదనలు పంపాలని అభ్యర్తించారు.రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన రాచంరెడ్డి మాధవి చౌక ధరల దుకాణం డీలర్ నియామక ప్రక్రియ క్రింద నోటిఫికేషన్ విడుదల అయిందని తనకు డీలర్ గా నియామకానికి సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక.

## జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి

## -అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు.

## -వేపాలసింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) జనవరి 21: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆర్ డి ఓ శ్రీనివాసులు తహశీల్దార్ నాగార్జున రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.

:: రైతు భరోసా ::

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000/- రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామం లో సాగు చేయని భూములని 15.12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.

:: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ::

ప్రజాపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని వేపల సింగారం గ్రామం లో 93 మంది ని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

:: నూతన రేషన్ కార్డులు ::

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితా ను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

:: ఇందిరమ్మ ఇల్లులు ::

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు.నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 136 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వాహనదారులు అవగాహన పెంచుకోవాలి: ట్రాఫిక్ సీఐ రమేష్ సూచన

కరీంనగర్, జనవరి 21(భారత శక్తి):మై భారత్- నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం యువకులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఒక ద్విచక్రవాహనం ఉంటుందని, ఈ క్రమంలో మనం బైక్ మీద వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాల్లో ఎక్కువ మంది యువకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, యువత ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని స్పీడు లిమిట్, హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. అలాగే మద్యము సేవించి వాహనాలు నడపవద్దని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, కారులో వెళ్తే తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాలని చెప్పారు. యువత యువకులు ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే చాలావరకు ప్రమాదాలను యువత తగ్గించవచ్చునని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న 25 మంది యువకులు ఒక్కొక్కరు 25 మందికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ యువత ట్రాఫిక్ రూల్స్ పట్ల సరియైన అవగాహనతో వాహనాలు నడపాలని తద్వారా ప్రమాదాలను చాలావరకు తగ్గించవచ్చని, బ్లూటూత్ పెట్టుకుని వెహికల్స్ నడపడం వల్ల సరైన ఏకాగ్రత ఉండక ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. డ్రైవింగ్లో బ్లూటూత్ లు వాడవద్దని తెలిపారు.



ప్రయాణాలలో తీసుకొనవలసిన వివిధ జాగ్రత్తల గురించి ఉదాహరణలతో వివరించడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న యువత మిగతా మిత్రులందరికీ అవగాహన కల్పించుకోవాలనీ, మంచి కార్యక్రమం అన్నారు.

ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎం వెంకట్ రాంబాబు, ఎన్ వై కే ప్రోగ్రామ్ అధికారి రవీందర్, ఆర్టీసీ పబ్లిక్ రిలేషన్ అధికారి మలహల్ రావులు పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో శిక్షణలో పాల్గొన్న 25 మంది యువకుల చేత భద్రత ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం నుండి బస్టాండ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వరకు ర్యాలీ నిర్వహించి, వాహనాలపై హెల్మెట్ లేకుండా వెళుతున్న వాహనదారులకు శిక్షణ పొందిన యువకులచే అవగాహన కల్పించడం జరిగిందన్నారు. శిక్షణలో పాల్గొన్న 25 మంది యువకులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగిందని యువకేంద్ర నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసి, రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమన్న సుడా చైర్మన్





కరీంనగర్, జనవరి 21(భారత శక్తి):ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తుందని లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాసభకు నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ప్రస్తుత గ్రామ సభలలో ఇచ్చిన దరఖాస్తులు హాజరుకు వీలుకాకపోయినా దరఖాస్తులు అన్నిటినీ పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో వ్యవసాయానికి పనికి రాని భూములకు రాళ్ళు రప్పలకు కూడా రైతు బంధు ఇచ్చారని చెప్పారు. గత ప్రభుత్వంలో భూమిలేని నిరుపేదల గురించి ఏ ఒక్క రోజు వాళ్ళు ఆలోచన చేయలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇచ్చి ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని ఉపాధి హామీ పనులలో కనీసం ఇరవై రోజులు పని చేసి ఉంటే సరిపోతుందని చెప్పారు. పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా పౌర సరఫరాల మంత్రిగా గంగుల కమలాకర్ సైతం విఫలమయ్యారని విమర్శించారు.అర్హత ఉన్న అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. కేసిఆర్ మాటల గారడీతో అల్లుడు వస్తె ఎక్కడ పడుకుంటాడు మేకలు ఎక్కడ కట్టేస్తారు అని గతంలో కాంగ్రెసోళ్ల డబ్బా ఇల్లు కట్టించారు మేము డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని ఒట్లేయించుకొని రెండు సార్లు మోసం చేశారనీ ఆరోపించారు. మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామనన్నారు. .ఈ కార్యక్రమంలో ఎంపివో నర్సింహ రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనూష, డిప్యూటీ తహశీల్దార్ సుమలత, ఆర్ఐ రజినీ కుమార్, ఏఈవో రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి కన్యాకుమారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పర్శరాములు, శేఖర్, రవి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తాం: కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 21 (భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జీవింతరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తొ కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో నాలుగు పథకాలను ఈ నెల 26 నుండి అర్హులకు అందించడానికి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. గ్రామ సభలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు నిజమైన అర్హులను గుర్తించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై ఎలాంటి అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలని, పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే సంబంధిత పథకాల అర్హులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు





స్వీకరించారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.సంబంధిత అధికారులు నిర్వహిస్తున్న గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కొమురయ్య, ఎంపీ ఓ రహీం పంచాయితి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక ఆర్చి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 21:హుజూర్ నగర్ నియోజకవర్గంతో పాటు పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజల ప్రయాణికుల రవాణా సౌకర్యం కొరకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి లింగగిరి రోడ్డును రెండువైపులా వెడల్పు చేసి బైపాస్ రోడ్డు కూడా పూర్తి చేయడం జరిగింది. అట్టి బైపాస్ రోడ్డుకి వెళ్లడానికి ప్రధాన రహదారి శ్రీనగర్ కాలనీ నుంచి ఉన్నది. ఈమధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు తమ పేరు ప్రతిష్టల కోసం స్వలాభాల కోసం మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు శ్రీనగర్ కాలనీ ప్రధాన ముఖద్వారం వద్ద ఆర్చిని నిర్మించుటకు మంగళవారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం చేసినారు. ఇట్టి ఆర్చి నిర్మాణానికి ప్రభుత్వం లోని వివిధ శాఖల అనుమతులు లేకుండానే కాలనీలో 33 అడుగుల ప్రధాన దారిలో అనధికారిక ఆర్చి నిర్మించడం వల్ల ప్రజలతోపాటు భారీ వాహనాలు లింగగిరి మూల మలుపులో బైపాస్ రోడ్డుకు తిరిగి వెళ్ళటానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నందున అట్టి అనధికారిక ఆర్చి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో శ్రీనివాసు, తాసిల్దార్ నాగార్జున రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి శ్రీనగర్ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.

# వ్యాపార సంఘం అధ్యక్షులు గా వడ్లకొండ కనకయ్య

మందమర్రి టౌన్, జనవరి 21,(భారతశక్తి):మందమర్రి పాతబస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడిగా వడ్లకొండ కనకయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పాత బస్టాండ్ పద్మశాలి భవన్ లో నిర్వహించిన సమావేశంలో సభ్యులందరూ వడ్లకొండ కనకయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొద్ది సంవత్సరాలలో కనకయ్య గౌడ్ చేసిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలే ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి తోడ్పడ్డాయి. వ్యాపార సంఘం సభ్యులు, తన తోటి మిత్రులు కనకయ్య గౌడు కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కనకయ్య గౌడ్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా



ఎన్నుకున్న వ్యాపార సంఘం సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటారని తెలిపారు. వ్యాపారస్తులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసీ గిరిజనులు మూఢనమ్మకాలను వీడాలి

కాసిపేట, జనవరి 21

ఆదివాసీ గిరిజనులు మూఢ నమ్మకాలను విడనాడాలని ఉట్నూరు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. దేవాపూర్ పంచాయతీ పెద్దాపూర్‌కొలాంగూడలో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆమె అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తు తం ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, అయినప్పటికీ కొందరు ఆదివాసీ గిరిజనులు నాటు వైద్యాన్ని నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రభుత్వం



మెరుగైన వైద్య సేవలను అందిస్తుం దని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గిరిజన గూడాల్లో మెగా వైద్య శిబిరాలను నిర్వహిం చాలని సూచించారు.

గిరిజనులు గూడాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పా టు, గట్రావుపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం, రహదారి సౌకర్యాలను మెరుగుపర్చాలని పీవో దృష్టికి తీసుకువెళ్లారు. ఆదివాసీ గిరిజనులు సంప్రదాయ వాయిద్యాలతో పీవోకు స్వాగతం పలికారు. కొమురంబీం జెండా గద్దె వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. 178 మందికి పరీక్షలు నిర్వహించి 35 మంది రక్తనమూనాలను సేకరించారు. డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్, ఐటీడీఏ అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మనోహర్, డిప్యూ టీ డీఎంహెచ్‌వో సుధాకర్‌నాయక్, ఆర్‌ఎంవో డాక్టర్ భీష్మ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికిరణ్, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 21: ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నా రు. మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో చేపడుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా,




ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా చేపట్టాలన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం లేని భూముల వివరాలు నమోదు చేయకూడదన్నారు. వివిధ పథకాలపై ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడ దన్నారు. రాళ్లు, గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచిం చారు. రేషన్‌కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రోహత్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సిబ్బంది ఉన్నారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 21

): పట్టణంలో బీజేపీ నాయకుడు వెట్టుపల్లి జయరామారావుపై కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని, దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. గురువారం బీజేపీ కార్యాల యం నుంచి డీసీపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డీసీపీకి వినతిపత్రం అందించారు.

ఆయన మాట్లాడుతూ జిల్లాలో యేడాది నుం చి ప్రతిపక్ష



నాయకులపై దాడులు జరుగుతున్నాయన్నారు. జయరామా రావుపై ముగ్గురు యువకులు దాడి చేయడంతో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. ప్రశాంతంగా ఉ న్న మంచిర్యాలలో అలజ డులు సృష్టిస్తున్నారన్నారు. ఒక్క వ్యక్తి ఎమ్మెల్యే పేరు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్నా ఎమ్మెల్యే స్పందించడం లేదన్నారు. నాయకులు అశోక్, పురుషోత్తం, వెంకటేశ్వర్‌గౌడ్, ముకేష్‌గౌడ్, ఆంజనేయులు, రాజు, హేమంత్‌రెడ్డి, లచ్చన్న, గురువయ్య, పాల్గొన్నారు.

## మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి.

### గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు: జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 21:గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని సూర్యాపేటజిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్దికంగా మోసం చేసిన విషయమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్య పరిచి ఫిర్యాదులు తీసుకుని సూర్యాపేటజిల్లాలో రెండు కేసులు నమోదు చేశామని ఎస్పీ గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారని అలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగ చేస్తున్నారని. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతున్నారని భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలని లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన



వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దన్నారు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయండని ఎస్పీ తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నగదు తిరిగి పొందే అవకాశం ఉ ంటుందన్నారు. జిల్లా లో సైబర్ సెక్యూరిటీ సెల్ నిర్వహిస్తున్నము. డి.ఎస్.పి ఆధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు.

## కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్, భారత శక్తి ప్రతినిధి, జనవరి 21: సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరా పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్క మిల్లరు సిఎంఆర్ సరఫరాలో వేగం పెంచాలని ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

నిర్దేశిన సీఎంఆర్ లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం, రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వ, సామర్థ్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం, అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక ఆర్చి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 21:హుజూర్ నగర్ నియోజకవర్గంతో పాటు పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజల ప్రయాణికుల రవాణా సౌకర్యం కొరకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి లింగగిరి రోడ్డును రెండువైపులా వెడల్పు చేసి బైపాస్ రోడ్డు కూడా పూర్తి చేయడం జరిగింది. అట్టి బైపాస్ రోడ్డుకి వెళ్లడానికి ప్రధాన రహదారి శ్రీనగర్ కాలనీ నుంచి ఉన్నది. ఈమధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు తమ పేరు ప్రతిష్టల కోసం స్వలాభాల కోసం మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు శ్రీనగర్ కాలనీ ప్రధాన ముఖద్వారం వద్ద ఆర్చిని నిర్మించుటకు మంగళవారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం చేసినారు. ఇట్టి ఆర్చి నిర్మాణానికి ప్రభుత్వం లోని వివిధ శాఖల అనుమతులు లేకుండానే కాలనీలో 33 అడుగుల ప్రధాన దారిలో అనధికారిక ఆర్చి నిర్మించడం వల్ల ప్రజలతోపాటు



భారీ వాహనాలు లింగగిరి మూల మలుపులో బైపాస్ రోడ్డుకు తిరిగి వెళ్ళటానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నందున అట్టి అనధికారిక ఆర్చి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో శ్రీనివాసు, తాసిల్దార్ నాగార్జున రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి శ్రీనగర్ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.

## అవకతవకలు లేకుండా సర్వే చేపట్టాలి

లక్షెట్టిపేట, జనవరి 21

అవక తవకలు, పొరపాట్లు లేకుండా రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్సి పాలిటీలోని 5వ వార్డు, మండలంలోని ఎల్లారం, గుల్లకోట గ్రామంలో సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి ప్రభుత్వ



సంక్షేమ పథకాలు, ఫలాలు అందించేందుకే అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా అర్హులైన లబ్ధి దారునికి పథకాలు, ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశిం చారు. జాబితాను పరిశీలించి రేషన్ కార్డు దరఖాస్తుల పూర్తి వివరాలను నమోదు చేయా లని, నిబంధనలు తప్పకుండా పాటించాల న్నారు. మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో సరోజ తదితరులు ఉన్నారు.

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రజలకు అందించే విధంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ముత్యంపేట, చింతపల్లి, మేదరిపేట గ్రామాల్లో కొనసాగు తున్న రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేను అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సం క్షేమ పథకాల ఎంపికపై సమగ్ర విచారణ జరిపి జాబితా రూపొందించాలని ఆదేశించారు. రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉ న్న వారి వార్షిక ఆదాయం 1లక్ష 50వేలు, ఎకరం భూమిలోపు ఉన్న వారు అర్హు లన్నారు. రేషన్‌కార్డులో పేర్ల తొలగింపు, చేర్పు లు, నూతన రేషన్ కార్డులకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామాల్లో జరిగే గ్రామసభలో ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లను చదివి విని పించాలన్నారు.

తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీ డీవో ప్రసాద్, మండల

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

వాంకిడి/సిర్పూర్(టి), జనవరి 21

: ప్రభుత్వపథకాల సర్వేను పకడ్బం దీగా నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. ఆయన వాంకిడి మండలకేంద్రంలో, సిర్పూర్(టి) మండలం లోని గోవింద్‌పూర్‌లో చేపడుతున్న రేషన్ కార్డులు, ఆత్మీయభరోసా, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా సర్వేలను పరిశీలించారు. రైతు భరోసాకింద రాళ్లుగుట్టలు సాగుకు యోగ్యం లేని భూముల వివరాలను నమోదు చేయ కూడదన్నారు. నిర్ణీతగడువులోగా సర్వేను పూర్తిచేసి, జాబితాను రూపొందించి గ్రామ సభల్లో ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి భూక్య, తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీవో అజీజుద్దీన్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే



అండ్ ల్యాండ్ రికార్డు సోమేష్, కార్యదర్శి శివ, సర్వేయర్ రామకృష్ణ, సిర్పూర్ (టి)లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో గిరీష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక సర్వేను అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హుల జాబితాను సక్రమంగా రూపొందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, తహసీ ల్దార్ కిరణ్, ఏపీవో బుచ్చయ్య, సిబ్బంది, ఏవోలు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: ఈనెల 26నుంచి ప్రారంభించే నాలుగు కొత్తపథకాలకు లబ్ధిదారులను పారదర్శ కంగా ఎంపిక చేయా లని తహసీల్దార్ భూమేశ్వర్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21నుంచి గ్రామసభ లలో లబ్ధిదారుల జాబితా ఆమోదం పొందాలని సూచిం చారు. సర్వేలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో గౌరీశంకర్, ఏవో నాగరాజు, ఏపీవో రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి/దహెగాం/తిర్యాణి: మండ లాల్లో చేపడుతున్న సర్వేను తహసీల్దార్లు దత్తు ప్రసాద్‌రావు, సూర్యప్రకాష్, ఎంపీడీ వోలు అంజద్‌పాషా, రాజేందర్, మల్లేష్ గురువారం పరిశీలించారు. సర్వేను పార దర్శకంగా చేపట్టాలన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యంలేని భూముల వివరాలు నమోదు చేయకూడ దన్నారు.

వివిధ పథకాలపై ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడదన్నారు. రాళ్ళ, గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచించారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలని తెలిపారు.

## పోతరాజు ఆలయానికి పోటెత్తిన భక్తులు

కెరమెరి, జనవరి 21

: మండ లంలోని ఇందాపూర్ గ్రామసమీపంలో గల పోతరాజు ఆలయానికి భక్త జనం పోటెత్తింది. ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె గిరిజన సంప్రదాయ రీతిలో ప్రత్యేకపూజలు చేపట్టారు. మహా జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మహారాష్ట్రనుంచి సైతం భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు



చెల్లించుకున్నారు. గిరిజనులు తమ సంప్ర దాయ రీతిలో లక్ష్మీపూజ చేశారు. పోతరాజు ధర్మరాజు, ఇతర దేవతామూర్తుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి నవ? దాన్యాలతో కూడిన నైవేద్యాన్ని సమర్పించారు. కొత్త నువ్వుల నూనెతో దీపం వెలిగించారు. అలాగే ప్రతియేటా ఇక్కడ నిర్వహించే కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ మోతీరాం, మాజీ జడ్పీటీసీ ధ్రుపతాబాయి, మాజీ వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సీఐ సత్యనారాయణ, ఎస్సై విజయ్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు సిడాం రాజు, సిడాం ధర్ము, పాండు రంగు, రాము, ఆత్రం ఆనంద్ రావు, సిడాం వంశీ యులు, తది తరులు పాల్గొ న్నారు.



# పంత్ కనీసం ఐదు ఐపీఎల్ టైటిళ్లు సాధిస్తాడు: సంజీవ్ గొయెంకా

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (కు కొత్త కెప్టెన్ వచ్చాడు. కేఎల్ రాహుల్‌ను వదులుకున్న లఖ్‌నవూ.. మెగా వేలంలో రిషభ్ పంత్ (%=అంష్టుఎప్ర ౖఖిత్%)కు భారీ ధర వెచ్చించి దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర రూ.27 కోట్లతో పంత్ సొంతం చేసుకున్న లఖ్‌నవూ.. అతడికే సారథ్య బాధ్యతలు కూడా అప్పగించింది. సోమవారం కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ ఫ్రాంఛైజీ యజమాని సంజీవ్ గొయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. అనంతరం గొయెంకా మాట్లాడారు. పంత్ వచ్చే 14-15 ఏళ్లు ఎల్ఎస్‌జీ తరఫున ఆడతాడని, ఈ కాలంలో కనీసం ఐదు ఐపీఎల్ టైటిళు సాధిస్తాడని ఆశాభావం వ్యక్తంచేశారు.

'రిషభ్ పంత్ ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన ఆటగాడిగా మాత్రమే కాక టోర్నీలో అత్యుత్తమ ఆటగాడు అవుతాడని నమ్ముతున్నా. ఆటపై ప్రేమ, గెలవాలనే తపన ఉన్న ఇలాంటి ఆటగాళ్లను నేను చూడలేదు. ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లను విజయవంతమైన జట్లుగా చెబుతారు. మహేంద్రసింగ్ ధోనీ, రోహిత్ శర్మ అద్భుతంగా ఆ టీమ్‌లను ముందుండి నడిపించారు. నా మాటలు గుర్తుంచుకోండి. 10 ఏళ్ల తర్వాత ప్రజలు ధోనీ, రోహిత్‌తోపాటు పంత్ పేరును చెబుతారు. భారీ ధర దక్కించుకోవడంతో పంత్‌పై అదనపు ఒత్తిడి ఉండదు. వేలం పూర్తవడంతోనే దాని గురించి చర్చ ముగిసింది. ప్రతి జట్టు రూ.120 కోట్లు ఖర్చు చేసింది. ఒకే ఆటగాడి కోసం ఎంత ఖర్చు చేశారనేది, మిగిలిన ఆటగాళ్ల కోసం ఎంత వెచ్చించారన్నది ముఖ్యం కాదు' అని సంజీవ్ గొయెంకా పేర్కొన్నారు.

''లఖ్‌నవూకు తొలి టైటిల్ అందించేందుకు 200 శాతం కృషి చేస్తా. నూతన ఉత్తేజంతో ఎల్ఎస్‌జీ తరఫున ఆడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. కొత్త జట్టు.. కొత్త ఫ్రాంఛైజీ.. కానీ కెప్టెన్‌గా నా దృక్పథం మారదు. సారథిగా సహచరులతో ఎలా నడుచుకోవాలో రోహిత్ భాయ్ నుంచే నేర్చుకున్నా. ఆటగాళ్లపై నమ్మకముంచితే ఊహించని ఫలితాలు వస్తాయి" అని పంత్ తెలిపాడు.

ఐపీఎల్‌లో ఒక జట్టుకు కెప్టెన్‌గా ఉండడం పంత్‌కు ఇది రెండోసారి. 2016 నుంచి దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన పంత్.. 2021లో కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. 2022 ఏడాది చివర్లో ఘోర రోడ్డు ప్రమాదంలో చిక్కుకొని ప్రాణాలతో బయటపడ్డాడు. 2024లో పునరాగమనం చేసి తిరిగి దిల్లీని నడిపించాడు. పంత్ లేని సమయంలో (2023 సీజన్) శ్రేయస్ అయ్యర్ దిల్లీకి కెప్టెన్‌గా ఉన్నాడు.




# భారత్‌తో తొలి టీ20.. తుది జట్టును ప్రకటించిన ఇంగ్లాండ్

: వరుసగా టెస్టు సిరీస్ వైఫల్యాలు చవిచూసిన టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీలో వన్డే సమరానికి ముందు.. పొట్టి ఫార్మాట్ కిక్కు అందించేందుకు సై అంటోంది. రేపటి నుంచే (జనవరి 22) ఇంగ్లాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ (%×చీణ జం జుచీ+%) ప్రారంభంకానుంది. ఫిబ్రవరి 6 నుంచి ఇరుజట్ల మధ్య వన్డే సిరీస్ మొదలవనుంది. అలవోకగా సిక్సర్లు బాదే హిట్టర్లు.. బంతిని బౌండరీలు దాటించే బ్యాటర్లు.. ధనాధన్ ఇన్నింగ్స్‌లతో చెలరేగే ఆల్‌రౌండర్లు.. ఇలా ఏ రకంగా చూసుకున్నా రెండు జట్లు సమవుజ్జీలుగా కనిపిస్తున్నాయి. దీంతో ఈ పొట్టి సిరీస్ అభిమానులకు అసలుసిసలు వినోదాన్ని అందించడం ఖాయం. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఒక రోజు ముందే ఇంగ్లాండ్ తుది జట్టును ప్రకటించింది.

కెరీర్‌లో మూడు టీ20లు ఆడిన ఫాస్ట్‌బౌలర్ గస్ అట్కిన్సన్ ఏడాది తర్వాత టీ20 మ్యాచ్ ఆడనున్నాడు. అతను చివరగా 2023 డిసెంబరులో వెస్టిండీస్‌తో జరిగిన టీ20లో ఆడాడు. ఆదిల్ రషీద్‌ను ఏకైక స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకున్నారు. పార్ట్ టైమ్ స్పిన్నర్లు లివింగ్‌స్టన్, జాకబ్ బేథల్‌లను కూడా తుది జట్టులోకి ఎంపిక చేశారు. మరో విషయం ఏంటంటే.. యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌ను ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల వైస్ కెప్టెన్‌గా నియమించారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య ఇప్పటివరకు 24 టీ20లు జరగ్గా.. ఇంగ్లిష్ జట్టు 11 మ్యాచ్‌ల్లో గెలిచింది. భారత గడ్డపై 11 మ్యాచ్‌లు ఆడి ఐదుసార్లు గెలిచింది.

భారత్‌తో తొలి టీ20కి ఇంగ్లాండ్ తుది జట్టు: బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), జోస్ బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జాకబ్ బెథెల్, జేమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

# రోహిత్, కోహ్లి రంజీ బాట

కోహ్లి ముంబయి: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో దారుణంగా విఫలమై విమర్శలు ఎదుర్కొన్న స్టార్ బ్యాటర్లు రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి రంజీ బాట పట్టారు. దిల్లీకి విరాట్.. ముంబయికి రోహిత్ ప్రాతినిధ్యం వహించనున్నారు. పుష్కర కాలం తర్వాత విరాట్ ఈ టోర్నీలో ఆడబోతుండడం విశేషం. తాను సెలక్షన్‌కు అందుబాటులో ఉంటున్నట్లు అతడు దిల్లీ క్రికెట్ సంఘానికి సోమవారం సమాచారం అందించాడు. అయితే మెడనొప్పి కారణంగా ఈనెల 23న సౌరాష్ట్రతో దిల్లీ ఆడే మ్యాచ్‌కు కోహ్లి ఆడట్లేదు. జనవరి 30న రైల్వేస్‌తో పోరులో అతడు బరిలో దిగే అవకాశాలున్నాయి. దిల్లీ జట్టులో రిషబ్ పంత్ కూడా ఆడుతున్నాడు. మరోవైపు గురువారం జమ్ముకశ్మీర్‌తో మొదలయ్యే మ్యాచ్‌లో ఆడే ముంబయి జట్టుకు రోహిత్‌శర్మ ఎంపికయ్యాడు. రోహిత్‌తో పాటు స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా ఈ జట్టులో ఉన్నాడు. ముంబయి కెప్టెన్‌గా అజింక్య రహానె కొనసాగుతాడు. రోహిత్,



యశస్విలు ముంబయి ప్రాక్టీస్ సెషన్‌లోనూ పాల్గొంటున్నారు. ఫిట్‌నెస్ సమస్యలు ఉంటే తప్ప కాంట్రాక్ట్ ప్లేయర్లందరూ దేశవాళీలో ఆడాలని బీసీసీఐ నిబంధన విధించిన సంగతి తెలిసిందే.

# అవును.. వాళ్లిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారు

జాన్‌పుర్ (యూపీ): పార్లమెంట్ సభ్యురాలు ప్రియ సరోజ్‌ను టీమ్ఇండియా క్రికెటర్ రింకు సింగ్ వివాహం చేసుకోబోతున్నాడు. ఈ విషయాన్ని ప్రియ తండ్రి, ఎమ్మెల్యే తుఫాని సరోజ్ స్పష్టం చేశారు. ప్రియతో రింకు నిశ్చితార్థం జరిగిందని వచ్చిన వార్తలను ఇటీవల ఖండించిన తుఫాని.. రింకు కుటుంబ సభ్యులతో చర్చలు జరుగుతున్నాయని మాత్రమే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ ఇద్దరి పెళ్లికి రెండు కుటుంబాలు అంగీకరించాయని సోమవారం ఆయన తెలిపారు. "రింకు, ప్రియకు ఏడాది ముందు నుంచే పరిచయం ఉంది. వాళ్లిద్దరు ఒకరినొకరు ఇష్టపడ్డారు. కానీ పెళ్లి చేసుకోవడానికి ఇరు కుటుంబాల అంగీకారం కోసం ఎదురు చూశారు. వీళ్ల వివాహానికి రెండు కుటుంబాలు





ఒప్పుకొన్నాయి. ఇప్పటివరకూ నిశ్చితార్థం లాంటిది ఏం జరగలేదు. పార్లమెంట్ సమావేశాల తర్వాత నిశ్చితార్థం, వివాహం తేదీలను నిర్ణయిస్తాం. లఖ్‌నవూలో నిశ్చితార్థం జరుగుతుంది" అని మూడు సార్లు ఎంపీగా పనిచేసిన తుఫాని పేర్కొన్నారు.




# ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్.. భారీ రికార్డుకు రెండు వికెట్ల దూరంలో అర్ష్‌దీప్ సింగ్

: టీమ్ఇండియా యువ ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ టీ20ల్లో భారీ రికార్డుకు అతి చేరువలో ఉన్నాడు. అతను టీ20ల్లో మరో రెండు వికెట్లు పడగొడితే పొట్టి ఫార్మాట్‌లో ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలవనున్నాడు. జనవరి 22 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టీ20 సిరీస్‌కు అర్ష్‌దీప్ ఈ రికార్డు అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ జాబితాలో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ (96 వికెట్లు, 80 మ్యాచ్‌లు) టాప్‌లో ఉన్నాడు. అర్ష్‌దీప్ (95 వికెట్లు, 60 మ్యాచ్‌లు) రెండో స్థానంలో ఉన్నాడు.

ఇంగ్లాండ్‌తో జరిగే సిరీస్‌లో ఈ యంగ్ పేసర్ ఐదు వికెట్లు పడగొడితే టీ20ల్లో 100 వికెట్లు సాధించిన తొలి భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. టీ20ల్లో అర్ష్‌దీప్ సింగ్‌కు మంచి రికార్డు ఉంది. గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భారత్ ఛాంపియన్‌గా నిలవడంలో ఇతను కీలకపాత్ర పోషించాడు. 8 మ్యాచ్‌ల్లో కలిపి 17 వికెట్లు సాధించాడు. ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్‌కు ఎంపికైన అర్ష్‌దీప్.. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోనూ చోటు దక్కించుకున్నాడు.

టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్లు

యుజ్వేంద్ర చాహల్ - (96 వికెట్లు, 80 మ్యాచ్‌లు)

అర్ష్‌దీప్ సింగ్ - (95 వికెట్లు, 60 మ్యాచ్‌లు)

భువనేశ్వర్ కుమార్ - (90 వికెట్లు, 87 మ్యాచ్‌లు)

జస్‌ప్రీత్ బుమ్రా - (90 వికెట్లు, 70 మ్యాచ్‌లు)

హార్దిక్ పాండ్య - (89 వికెట్లు, 109 మ్యాచ్‌లు)

భారత్, ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్ షెడ్యూల్

జనవరి 22 - తొలి టీ20 (కోల్‌కతా)

జనవరి 25 - రెండో టీ20 (చెన్నై)

జనవరి 28 - మూడో టీ20 (రాజ్‌కోట్)

జనవరి 31 - నాలుగో టీ20 (పుణె)

ఫిబ్రవరి 2 - ఐదో టీ20 (ముంబయి)

# లఖ్‌నవూ కెప్టెన్‌గా పంత్

కోల్‌కతా: లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ నియమితుడయ్యాడు. ఐపీఎల్ మెగా వేలంలో రూ.27 కోట్లతో పంత్‌ను దక్కించుకున్న లఖ్‌నవూ.. అతడికి సారథ్య బాధ్యతలు కూడా అప్పగించింది. దిల్లీ క్యాపిటల్స్ ఈ వికెట్‌కీపర్ బ్యాటర్‌ను వేలంలో వదులుకున్న సంగతి తెలిసిందే. 2024 సీజన్లో లఖ్‌నవూకు కేఎల్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతడు రాబోయే ఐపీఎల్‌లో దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడనున్నాడు. "లఖ్‌నవూకు తొలి టైటిల్ అందించేందుకు 200 శాతం కృషి చేస్తా. నూతన ఉత్తేజంతో ఎల్ఎస్‌జీ తరఫున ఆడేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. కొత్త జట్టు.. కొత్త ఫ్రాంఛైజీ.. కానీ కెప్టెన్‌గా నా దృక్పథం మారదు. సారథిగా సహచరులతో ఎలా నడుచుకోవాలో రోహిత్ భాయ్ నుంచే నేర్చుకున్నా. ఆటగాళ్లపై నమ్మకముంచితే ఊహించని ఫలితాలు వస్తాయి" అని పంత్ తెలిపాడు. ఐపీఎల్‌లో ఒక జట్టుకు కెప్టెన్‌గా ఉండడం పంత్‌కు ఇది రెండోసారి. 2016 నుంచి దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన పంత్.. 2021లో కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.



## భారీ నష్టాల్లో సూచీలు..

# 7లక్షల కోట్లు ఆవిరి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. పొరుగు దేశాలైన మెక్సికో, కెనడా దేశాలపై ట్రేడ్ టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు రిలయన్స్ ఇండస్ట్రీస్, జొమాటో వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ సైతం 23వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో సూచీలు కాస్త కోలుకున్నాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.424 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,261.72 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,073.44) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఓ దశలో 700 పాయింట్ల మేర కోల్పోయిన సూచీ.. తర్వాత స్వల్ప లాభాల్లోకి వచ్చింది. మళ్లీ నష్టాల్లోకి వెళ్లిన సూచీ.. చివరి గంటలో భారీగా పతనమైంది. ఇంట్రాడేలో 75,641.87 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి పాయింట్ల 1235 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 320 పాయింట్ల నష్టంతో 23,024.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.58గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79 డాలర్లు వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2732.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

నష్టాలకు కారణాలు ఇవే..

అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోపై 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. భారత్ సహా ఇతర దేశాలపైనా సుంకాలు విధిస్తామని గతంలో వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

నిన్నటి త్రైమాసిక ఫలితాలతో నిరాశపరిచిన జొమాటో నేడు ఓ దశలో 11 శాతం మేర నష్టపోయింది. దీనికి తోడు అధిక వెయిటేజీ కలిగి స్టాక్స్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ వంటి షేర్లలో అమ్మకాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి.

అమెరికాలో డాలరు, బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. జనవరి నెలలోనే దాదాపు రూ.50వేల కోట్ల మేర అమ్మకాలు జరిపారు. మార్కెట్ల పతనానికి ఇదీ ఓ కారణంగా నిలిచింది.

మొదటి రెండు త్రైమాసిక ఫలితాల్లానే ప్రస్తుతం వెలువడుతున్న మూడో త్రైమాసిక ఫలితాలు కూడా నిరాశాజనకంగా ఉండడం కూడా మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతీసింది.

ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దేశంలో వినియోగాన్ని పెంచేందుకు, తయారీని ప్రోత్సహించేందుకు ఈ సారి బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంటారన్న అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో బడ్జెట్‌కు ముందు మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

# నెలకు 20తో మీ సిమ్ యాక్టివ్.. ఈ ట్రాయ్ రూల్ తెలుసా?



మనలో చాలామంది రెండేసి సిమ్‌లు వాడుతుంటారు. ఒకప్పుడు విరివిగా వాడినా.. టెలికాం ఛార్జీలు పెరిగిన నేపథ్యంలో రెండో సిమ్‌కార్డు వాడే వారి సంఖ్య తగ్గింది. దీంతో తమ రెండో సిమ్‌కార్డులను పక్కన పడేసిన వారెందరో. అలా ఎక్కువ రోజులు సిమ్‌కార్డును వాడకుండా వదిలేస్తే.. మీ పేరు రద్దయి వేరొకరికి చేరుతుంది. అలా కాకుండా అది మీ పేరు మీదే కొనసాగాలీ అనుకుంటే.. కేవలం రూ.20 రీఛార్జి చేసుకుంటే సరిపోతుంది. ట్రాయ్ తీసుకొచ్చిన ఈ నిబంధన.. ఎంతోమంది డ్యూయల్ సిమ్ వినియోగదారులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

సిమ్‌కార్డును కాల్స్, ఎస్సెమ్మెస్‌లు, డేటా వాడకుండా ఎటువంటి యాక్టివ్ రీఛార్జి ప్లాన్ లేకుండా 90 రోజులకు మించి సిమ్ కార్డును పక్కన పడేస్తే అది డిస్‌కనెక్ట్ అయిపోతుంది. అప్పుడు మీ టెలికాం ఆపరేటర్ ఆ సిమ్‌కార్డును మీ పేరు నుంచి డీరిజిస్టర్ చేసి వేరొకరికి కేటయిస్తారు. ఇలా మీ పేరుమీదే సిమ్‌కార్డు కొనసాగాలంటే రూ.20 రీఛార్జి చేసుకుంటే సరిపోతుంది. మీరు 90 రోజుల పాటు మీ సిమ్‌కార్డును వాడకపోతే.. మీ ప్రీపెయిడ్ బ్యాలెన్స్ నుంచి రూ.20 కట్ అయ్యి మీకు 30 రోజుల గడువు లభిస్తుంది. ఇలా ప్రతి నెలా రూ.20తో రీఛార్జి చేసుకుంటే మీ సిమ్‌కార్డును యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఈ సదుపాయం వినియోగించుకోవచ్చు.

ఒకవేళ ఆ నెలలో ఏదైనా కారణంతో మీ ఖాతాలో రూ.20తో రీఛార్జి చేసుకోకపోతే 15 రోజుల గ్రేస్ పీరియడ్ లభిస్తుంది. ఆలోపు మీ ఖాతాలో బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసుకుంటే సరిపోతుంది. లేకపోతే మీ సిమ్‌కార్డును కోల్పోవాల్సి వస్తుంది. వాస్తవానికి ట్రాయ్ తీసుకొచ్చిన రూల్ కొత్తదేమీ కాదు. ఈ ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్‌ను ఎప్పుడి నుంచో ఉంది. దీనిపై సరైన ప్రచారం లేకపోవడంతో చాలా మంది రెండో సిమ్‌ను తమ పేరు మీద కొనసాగించేందుకు ప్రతినెల పెద్ద మొత్తం పెట్టి రీఛార్జి చేసుకుంటున్నారు. అదే పోస్ట్‌పెయిడ్ ఖాతాల విషయంలో అయితే 3 నెలలకు రూ.177 చెల్లించాల్సి ఉంటుందని నిబంధనలు చెబుతున్నాయి.

# జొమాటో షేర్లు భారీగా పతనం.. స్విగ్గీ షేర్లపైనా ఎఫెక్ట్





ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు అయిన జొమాటో స్విగ్గీ (షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. ఫలితాల నేపథ్యంలో జొమాటో షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా.. దాని ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. దీంతో రెండు కంపెనీల షేర్లు నేడు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి గానూ జొమాటో ఏకీకృత నికర లాభం రూ.59 కోట్లుగా పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభం 57.2 శాతం క్షీణత నమోదు చేసింది.

తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ ఆర్డర్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవతం చేయడం వల్ల సమీప కాలంలో నష్టాలు నమోదుకావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో కంపెనీ షేర్లు 11 శాతం మేర కుంగాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ.. బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా షేర్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమైంది.

మరో ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ షేర్లు కూడా ఈరోజు ట్రేడింగ్ సెషన్‌లో 10 శాతానికి పైగా కుంగాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో లాభాల్లో ట్రేడయిన షేర్లు ఈరోజు భారీగా పతనమయ్యాయి. గతేడాది స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన తర్వాత ఒక్క రోజులోనే షేర్లు పెద్దఎత్తున క్షీణించడం ఇదే తొలిసారి. జొమాటో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదవడం కూడా స్విగ్గీ షేర్లపై ప్రభావం చూపింది. దీంతో షేర్లు 8 వారాల కనిష్ఠమైన రూ.427ను తాకింది. స్విగ్గీ త్రైమాసిక ఫలితాలను వెల్లడించాల్సి ఉంది. దీనికి సంబంధించిన తేదీని కంపెనీ ఇంకా వెల్లడించలేదు. 12:30 గంటల సమయంలో ఎన్ఎస్ఈలో జొమాటో షేర్లు 9.68 శాతం క్షీణించి రూ.216.55 వద్ద ట్రేడవుతున్నాయి. స్విగ్గీ షేర్లు ఎన్ఎస్ఈలో 8.83 శాతం నష్టంతో రూ.436 వద్ద కదలాడుతున్నాయి.

# అదానీ ఎనర్జీ చేతికి రూ.25 వేల కోట్ల ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్




అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ రూ. 25,000 కోట్ల విలువైన అతిపెద్ద భద్లా-ఫతేపూర్ %ఎుఅఱజ% ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ ఆర్డర్‌ను పొందింది.

దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ 'అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్'( ఈ రోజు(మంగళవారం) రూ.25 వేల కోట్ల విలువైన భద్లా(రాజస్థాన్) - ఫతేపూర్(ఉత్తరప్రదేశ్) ప్రాజెక్ట్‌ను చేజిక్కించుకున్నట్లు ప్రకటించింది. ఇది అదానీ గ్రూప్ సాధించిన అతి పెద్ద విద్యుత్ ట్రాన్స్‌మిషన్ ఆర్డర్. తాజా ఆర్డర్‌తో కంపెనీ ఆర్డర్ బుక్ విలువ ఇప్పుడు రూ.54,761 కోట్లకు చేరుకుందని ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ ద్వారా రాజస్థాన్ నుంచి 6 గిగావాట్ల పునరుత్పదాక విద్యుత్‌ను ఉత్తరాదిలోని డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలిస్తుంది. టారిఫ్ బేస్డ్ కాంపిటేటివ్ బిడ్డింగ్(పద్ధతి ద్వారా ఈ ప్రాజెక్ట్‌ను సాధించింది. ఈ ప్రాజెక్ట్‌ను అధునాతన సాంకేతికత ద్వారా 4.5 ఏళ్లలో పూర్తి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

# 40 ఎకరాల్లో కంట్రోల్ ఎస్ డేటాకేంద్రం



, హైదరాబాద్: హైదరాబాద్ సమీపంలో 40 ఎకరాల స్థలంలో మరో డేటా కేంద్రం నెలకొల్పుతున్నట్లు కంట్రోల్ ఎస్ ఛైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి ప్రకటించారు. చందనవెల్లి పారిశ్రామిక పార్కులో నెలకొల్పనున్న ఈ డేటా కేంద్రం పూర్తిస్థాయి సామర్థ్యం 600 మెగావాట్లని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న డేటా సెంటర్ల సామర్థ్యం 52 మెగావాట్లు మాత్రమేనని, ఐటీ రంగానికి తమ కేంద్రం ఎంతో సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.

# కాల్ అంతరాయం ఉండదిక



దిల్లీ: మారుమూల ప్రాంతాల్లోనే కాదు.. కొన్ని సందర్భాల్లో నగరాల్లో కూడా మొబైల్ సిగ్నల్ అందడం లేదు. మనం వినియోగిస్తున్న నెట్‌వర్క్ కాకుండా వేరే నెట్‌వర్క్ సిగ్నల్ ఉన్నా మనకు ఉపయోగం ఉండదు. ఈ సమస్యకు పరిష్కారంగా ఇంట్రా సర్కిల్ రోమింగ్(ఐసీఆర్) సదుపాయాన్ని దేశంలో ఆవిష్కరిస్తున్నట్లు టెలికం విభాగం(డాట్) సోమవారం ప్రకటించింది. ఐసీఆర్ ద్వారా.. జియో, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు.. తమ సొంత సెల్యులార్ టవర్ల రేంజ్‌లో లేనప్పటికీ.. ఇతర టెలికం నెట్‌వర్క్‌లను వినియోగించుకుని 4జీ సేవలను పొందొచ్చు. డిజిటల్ భారత్ నిధి(డీబీఎన్) కింద ఏర్పాటైన టవర్ల ద్వారా ఈ సేవలు అందుతాయి. టెలికం యాక్ట్-2023 కింద భారత ప్రభుత్వం ఈ డీబీఎన్‌ను ఏర్పాటు చేసింది. ఐసీఆర్ సదుపాయాన్ని తీసుకొస్తున్నట్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రకటిస్తూ.. 'టెలికం సర్వీస్ ప్రొవైడర్లయిన బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో సంస్థలు.. అన్ని డీబీఎన్ సైట్స్‌లో ఒకరికొకరు తమ మౌలిక సదుపాయాలను వినియోగించుకోవచ్చు. ఇటువంటివి 27,836 సైట్లు ఉన్నాయి. వీటి ద్వారా 35,400 మారుమూల గ్రామాలకు 4జీ అనుసంధానం లభిస్తుంది' అని పేర్కొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy